వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ


PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 16 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-

## ఐక్యరాజ్యసమితిలో మరోమారు పాక్ ప్రేలాపనలు

- సింధూ జలాల కట్టడి అంతర్జాతీయ ఉల్లంఘనగా వెల్లడి
- గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి

**న్యూఢిల్లీ,**

ఐక్యరాజ్యసమితి వేదికగా దాయాది పాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టిగా బదులిచ్చింది. న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ లో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సంగిస్తూ.. ఈ ఏడాది ప్రారంభంలో భారత్ నుంచి ప్రేరేపిత దాడిని ఎదుర్కొన్నామంటూ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి, భారత్ సింధు జలాల ఒప్పందం నిలిపి వేయడంపై ప్రస్తావించారు. తమ సైన్యం అద్భుతమైన నైపుణ్యం, ధైర్యం, చతురతతో భారత్ దాడిని తిప్పికొట్టాయంటూ చెప్పుకొచ్చారు. భారత్ సింధు జలాల ఒప్పందం నిలిపివేయడాన్ని యుద్ధ చర్యగా అభివర్ణించారు. ఆయన -మిగతా 3 లో

# స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు

## యువతలో స్కిల్స్ కోసమే టాటా కన్సల్టెన్సీతో చర్చలు



- ఇంగ్లీష్ ఒక్కటే ఉంటే ఉద్యోగం రాదు
- స్కిల్ ఉంటే జపాన్, జర్మనీల్లో ఉద్యోగావకాశాలు
- వారి సహకారంతోనే ఎటిసి సెంటర్లు ఏర్పాటు
- మల్లేపల్లి ఏటీసీ సెంటర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

**హైదరాబాద్**

కేవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏటీసీలో శిక్షణ పొంది జర్మనీలో నెలకు రూ.3.50 లక్షలు జీతం వచ్చే ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయి. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఈరోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి. గంజాయి కేసుల్లో అధికంగా ఇంజినీరింగ్ విద్యార్థులే దొరకడం దురదృష్టకరం. గంజాయికి బానిసలై తల్లిదండ్రులకు క్షోభ కలిగించవద్దని రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ నగరంలోని మల్లెపల్లి ఐటీఐ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 65 ఏటీసీలను వర్చువల్ గా ప్రారంభింప చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీఐలను -మిగతా 3 లో



## కొడంగల్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర

- వచ్చే ఎన్నికల్లో రేవంత్ కొడంగల్ పోటీ అనుమానమే
- బీఆర్ఎస్‌లో చేరిన పలువురితో కేటీఆర్

**హైదరాబాద్**

వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కొడంగల్ నుంచి పోటీ- చేయరంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొడంగల్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర మొదలవుతుందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. శనివారంకేటీఆర్ సమక్షంలో కొడంగల్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు.. బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. సొంత నియోజకవర్గ ప్రజలు రేవంత్ రెడ్డిపై రగిలిపోతున్నారన్నారు. కాంగ్రెస్‌ను బొంద పెట్టడానికి స్థానిక సంస్థల ఎన్నికలు మంచి అవకాశమని వెల్లడించారు. కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ గెలవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతు బంధు పథకాన్ని రేవంత్ బంద్ చేస్తారంటూ కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి గురించి అందరి కంటే ఎక్కువ కొడంగల్ ప్రజలకే తెలుసన్నారు. రాజకీయంగా జన్మనిచ్చిన కొడంగల్ భూములను.. తొండలు గుడ్లు పెట్టని భూములంటూ రేవంత్ అవమానించారని మండిపడ్డారు. 'కొడంగల్ రేవంత్ రెడ్డి జాగీరా.. కొడంగల్‌కు రేవంత్ చక్రవర్తి కాదు. కొడంగల్ ప్రజల ఆగ్రహంలో వచ్చే ఎన్నికల్లో రేవంత్, కాంగ్రెస్ పార్టీ కొట్టు-కుపోతుంది. తెలంగాణకు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే.. -మిగతా 3 లో



## సోనమ్ వాంగ్‌చుక్ కు పాకిస్థాన్‌తో సంబంధాలు


- ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నాం
- డీజీపీ ఎస్‌డీ సింగ్ జామ్వాల్ వెల్లడి

**శ్రీనగర్,**

లద్దాఖ్ ఉద్యమ నేత సోనమ్ వాంగ్‌చుక్ కు పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నట్లు- డీజీపీ ఎస్‌డీ సింగ్ జామ్వాల్ వెల్లడించారు. లేహ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వాంగ్‌చుక్‌తో సంబంధాలు కలిగి ఉన్నట్లు- అనుమానిస్తున్న ఓ పాకిస్థానీ గూఢచారిని ఇటీవల అరెస్టు చేసినట్లు- చెప్పారు. సోనమ్ నిరసనల వీడియోలను ఆ వ్యక్తి పాకిస్థాన్‌కు పంపినట్లు- తెలిపారు. లద్దాఖ్‌లో చెలరేగిన హింస వెనుక వాంగ్‌చుక్ కీలక వ్యక్తి. ఆయన రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారు. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంకలో చోటు-చేసుకున్న నిరసనలను ప్రస్తావించారు. ఆయన నేతృత్వంలో జరిగిన నిరసనల వీడియోలను పొరుగు దేశానికి రిపోర్ట్ చేస్తున్న ఓ పీఐవోను ఇటీ-వల అరెస్టు చేశాం. అదేవిధంగా వాంగ్‌చుక్ విదేశీ పర్యటనల్లో కొన్ని -మిగతా 3 లో

## తెలంగాణలో పలువురు ఐపీఎస్‌ల బదిలీ

- నగర పోలీస్ కమిషనర్‌గా సజ్జన్నార్



- హోంశాఖ ప్రత్యేకకార్యదర్శిగా సీవి ఆనంద్
- ఆర్టీసీ ఎండిగా నాగిరెడ్డి నియామకం

**హైదరాబాద్,**

తెలంగాణలో భారీగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో 23 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. హైదరాబాద్ కమిషనర్‌గా సజ్జనార్‌ను..హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్‌ను నియమించింది. ఆర్టీసీ ఎండిగా ఉన్న సజ్జన్నార్ తిరిగి నగర కమిషనర్‌గా నియమితులు అయ్యారు. -మిగతా 3 లో

## ఓటు చోరీతోనే ప్రధాని అయిన మోడీ

- ఓట్ చోరీపై గ్రామాల్లో సంతకాల సేకరణ
- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,**



ఓటు చోరీతోనే మూడోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చారని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. అదే ఓటు చోరీతో మూడోసారి కూడా ప్రధాని కాగలిగారని, ఓటుచోరీ జరిగిందనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఓటుచోరీని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ బయటపెట్టారని చెప్పుకొచ్చారు. ఓటు- చోరీతో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఓటు- చోరీ విషయంలో ప్రతి గ్రామంలో వందకు పైగా సంతకాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఓటు చోరీ జరిగిందని నమ్ముతూ తాను సంతకం పెడుతున్నానని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో కనీసం వందకి తగ్గకుండా సంతకాలను -మిగతా 3 లో

## యూపీ సీఎం వార్నింగ్

- మళ్లీ చెబుతున్నా.. అతిచేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు..
- అమాయక పౌరులను ఇబ్బందులకు గురిచేసే వాళ్లను క్షమించబోం



**న్యూఢిల్లీ,**

ఉత్తరప్రదేశ్ లో పలువురు 'ఐ లవ్ మహమ్మద్ ఆందోళనల పేరుతో హింసాత్మక ఘటనలకు పాల్పడుతుండటంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. అరాచకాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని వారికి పరోక్ష హెచ్చరికలు చేశారు. తాము అందరినీ గౌరవిస్తామని, కానీ అమాయక పౌరులను ఇబ్బందులకు గురిచేసే వాళ్లను క్షమించబోమని వార్నింగ్ ఇచ్చారు .'అరాచకం ఆమోదయోగ్యం కాదు. మేం అందరినీ గౌరవిస్తాం. -మిగతా 3 లో

## స్థానిక ఎన్నికలపై ఈసీ కసరత్తు

### వివిధ అధికారులతో కమిషనర్ భేటీ



**హైదరాబాద్,**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా త్వరలో మోగనుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల సన్నాహాల కోసం ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం వివిధ విభాగాల



## టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట

### 31మంది మృతి..పలువురికి తీవ్ర గాయాలు

- 31మంది మృతి..పలువురికి తీవ్ర గాయాలు
- మృతుల్లో ఆరుగురు చిన్నారులు ఉన్నట్లు గుర్తింపు
- క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు
- ఘటనపై సిఎం స్టాలిన్ ఆగ్రహం..
- సహాయక చర్యలకు ఆదేశం
- ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

**చెన్నై,**

తమిళనాడులో గోరం జరిగింది. టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 31 మంది మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కరూర్ ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో పలువురు చిన్నారులు ఉన్నట్టు స్థానిక ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. అనుకున్న సమయానికి ఆరు గంటలు ఆలస్యంగా వేదిక వద్దకు విజయ్ చేరుకోవడంతో ఆయనను చూసేందుకు ఒక్కసారిగా అభిమానులు ఎగబడ్డారు. దీంతో ఈ

## మూసీ ఉగ్రరూపం

### గత 30 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా వరద

- ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక
- మూసీ ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన
- ఎంజిబిఎస్ సందర్శించి పరిస్థితిపై ఆరా

**హైదరాబాద్,**

భారీ వర్షాల కారణంగా హైదరాబాద్‌లో మూసీనది ఉధృతంగా ప్రవహిస్తున్నది. హిమాయత్‌సాగర్ గేట్లు- ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. దీంతో బాపూఘాట్ నుంచి దిగువ ప్రాంతాలను వరద ముంచెత్తింది. పురానాపూల్ వద్ద 13 అడుగుల మేర ప్రమాదకరంగా మూసీ ప్రవహిస్తున్నది. ఎంజీబీఎస్‌ను వరద చుట్టుముట్టింది. బస్టాండ్ లోపలికి వెళ్లే రెండు బ్రిడ్జిలపై నుంచి వరద ప్రవహించింది. బస్టాండ్‌లో -మిగతా 3 లో



# బ్రిక్స్‌లో సభ్యత్వం ఇవ్వండి

## -పాలస్తీనా దరఖాస్తు
## -మరిన్ని భావసారూప్య పక్షాలను స్వాగతిస్తామన్న చైనా





**బీజింగ్ - ప్రజా స్వేచ్ఛ**

బ్రిక్స్‌లో సభ్యత్వం కోసం పాలస్తీనా దరఖాస్తు చేసుకుంది. ఇటీవలి వారాల్లో పలు దేశాలు పాలస్తీనాను ఒక దేశంగా గుర్తించిన నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నట్లు పాలస్తీనా దౌత్యవేత్త ఒకరు శుక్రవారం తెలిపారు. ఇంకా తమ దరఖాస్తుకు ఎలాంటి స్పందన రాలేదని రష్యాలో పాలస్తీనా రాయబారి అబ్దుల్ హఫీజ్ నోఫల్ రష్యా మీడియా సంస్థలకు తెలిపారు. పాలస్తీనా ప్రస్తుతం కొన్ని పరిస్థితులను ఎదుర్కొంటోందని, పూర్తిస్థాయి సభ్యురాలిగా మారేందుకు పరిస్థితులు అనుమతించేవరకు అతిథి దేశంగా బ్రిక్స్ సమావేశాల్లో పాల్గనాలని పాలస్తీనా భావిస్తోందని చెప్పారు. ఇంతవరకు తమ దరఖాస్తుకు ఎలాంటి స్పందన అందలేదని చెప్పారు. తొలుత బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాలతో ఏర్పడిన బ్రిక్స్‌ను గతేడాది విస్తరించారు. ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లను చేర్చారు. ఈ ఏడాది ఇండోనేషియా చేరుతోంది. పాలస్తీనా రాయబారి వ్యాఖ్యలపై చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి గుయో జియాకున్ స్పందిస్తూ, బ్రిక్స్‌లో చేరేందుకు భావ సారూప్య పక్షాలను మరిన్నింటిని చైనా స్వాగతిస్తుందని చెప్పారు. కొత్తగా ఆవిర్భవించే మార్కెట్లు, వర్ధమాన దేశాల మధ్య సహకారానికి కీలకమైన వేదికగా బ్రిక్స్ వుంది. బహుళ ధృవ వ్యవస్థకు బలమైన ప్రేరణనిస్తుంది. అంతర్జాతీయ సంబంధాల్లో మరింత ప్రజాస్వామ్యాన్ని ఆహ్వానిస్తుందని గుయో చెప్పారు.

ఈ వారంలో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బ్రిటన్, ఫ్రాన్స్ సహా పలు దేశాలు పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించాయి. వాటిల్లో కెనడా, ఆస్ట్రేలియా, పోర్చుగల్ కూడా వున్నాయి. అంతర్జాతీయంగా పేద, వర్ధమాన దేశాలు ఈ వేదికను విస్తృతంగా గుర్తించాయి. బ్రిక్స్ సహకార వ్యవస్థలో మరిన్ని భావ సారూప్యత కలిగిన పక్షాలు చేతులు కలపాల్సి వుంది. మరింత న్యాయమైన, సమతుల్యతతో కూడిన అంతర్జాతీయ వ్యవస్థ కోసం సంయుక్తంగా కృషి చేయాల్సి వుందని గుయో చెప్పారు.

# దేశంలో తగ్గుతున్న బాల్య వివాహాలు..!


**-జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ నివేదికలో కీలక విషయాలు..!**



**న్యూఢిల్లీ - ప్రజా స్వేచ్ఛ**

దేశంలో బాల్య వివాహాలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ విడుదల చేసిన 'టిప్పింగ్ పాయింట్ టు జీరో: ఎవిడెన్స్ టువార్డ్స్ ఎ చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా' నివేదిక ప్రకారం బాలికల్లో బాల్య వివాహాల రేటు 69 శాతం తగ్గింది. అలాగే, అబ్బాల్లో ఈ రేటు 72 శాతం పడిపోయిందని నివేదిక తెలిపింది. అత్యధికంగా అసోంలో బాల్య వివాహాల రేటు అత్యధికంగా 84శాతం తగ్గింది. ఈ సందర్భంగా సంస్థ అసోం సీఎం హిమంత బిశ్వ శర్మను 'చాంపియన్స్ ఆఫ్ చేంజ్' అవార్డుతో స్కరించింది.న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ విడుదల చేసిన ఈ నివేదికను ఇండియా చైల్డ్ ప్రొటెక్షన్ సెంటర్ ఫర్ లీగల్ యాక్షన్ అండ్ బిహేవియరల్ చేంజ్ ఫర్ చిల్డ్రన్ తయారు చేసింది.బాల్య వివాహాలను నిరోధించడంలో అరెస్టులు, ఎఫ్ఐఆర్‌లు వంటి చట్టపరమైన చర్యలు ప్రభావవంతంగా పని చేశాయని నివేదిక పేర్కొంది. అసోం తర్వాత మహారాష్ట్ర, బిహార్‌లో 70శాతం, రాజస్థాన్‌లో 66శాతం, కర్నాటకలో 55శాతం తగ్గినట్లు నివేదిక తెలిపింది. గత మూడు సంవత్సరాల్లో బాల్య వివాహాల రేటులో అపూర్వమైన తగ్గుదల నమోదైందని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయ ప్రయత్నాలతోనే ఇది సాధ్యమైందని నివేదిక తెలిపింది. సర్వేలో పాల్గొన్న వారిలో 99శాతం మంది భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ప్రచారం గురించి ప్రభుత్వేతర సంస్థలు, పాఠశాలలు, పంచాయితీల అవగాహన ప్రచారాల ద్వారా విన్నామని, తెలుసుకున్నామని పేర్కొన్నారు. 2019-21 వరకు దేశంలో ప్రతి నిమిషానికి మూడు బాల్య వివాహాలు జరిగాయని, ప్రస్తుతం రోజుకు మూడు కేసులు మాత్రమే నమోదయ్యాయని నివేదిక పేర్కొంది. నేడు బాల్య వివాహాలకు సంబంధించిన చట్టాల గురించి దాదాపు అందరికీ తెలుసునని.. కొద్ది సంవత్సరాల్లోనే ఇది ఊహించలేని మార్పు అని నివేదిక చెప్పింది. 2030 నాటికి బాల్య వివాహాలను నిర్మూలించడానికి కేంద్రం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తుండగా.. పలు ఎన్‌జీవోలు కీలక పాత్ర పోషించినట్లుగా తెలిపింది. ఈ సందర్భంగా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వ్యవస్థాపకుడు భువన్ రిభు మాట్లాడుతూ భారతదేశం నేడు బాల్య వివాహాలను నిర్మూలించే దిశగా అడుగులు వేస్తోందని.. ఇది స్థిరమైన అభివృద్ధి లక్ష్యాన్ని సాధించడమే కాదు.. అనివార్యమని కూడా తాము ప్రపంచానికి నిరూపించామన్నారు. ఇది కేవలం భారతదేశం విజయం కాదని.. ప్రపంచానికి ఒక బ్లూప్రింట్‌గా పేర్కొన్నారు. అయితే, సర్వే చేసిన అన్ని రాష్ట్రాల్లో 31శాతం గ్రామాల్లో 6-18 సంవత్సరాల వయసుగల బాలికలు పాఠశాలలకు వెళ్తున్నారని.. కానీ, గణనీయమైన అసమానతలు గమనించినట్లుగా నివేదిక తెలిపింది. మహారాష్ట్రలో బాలికలు 51శాతం గ్రామాల్లో పాఠశాలలకు వెళ్తుండగా.. బిహార్‌లో అందరూ బాలికలు 9శాతం గ్రామాల్లో మాత్రమే పాఠశాలలకు హాజరవుతున్నారు. 88శాతం పేదరికం, 47శాతం మౌలిక సదుపాయాల కొరత, 42శాతం భద్రత, 24శాతం రవాణాలేకపోవడం బాలికల విద్యకు ప్రధాన అడ్డంకులుగా నివేదిక తెలిపింది. 91శాతం మంది పేదరికం, 44శాతం మంది భద్రతను బాల వివాహానికి కారణాలుగా పేర్కొన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీలుగా ప్రత్యేకంగా జాతీయ దినోత్సవం కార్యక్రమం నిర్వహించాలని నివేదిక సిఫారసు చేసింది. ఈ నివేదిక ఐదు రాష్ట్రాల్లోని 757 గ్రామాల నుంచి సేకరించి డేటా ఆధారంగా రూపొందించారు. దేశంలోని విభిన్న సామాజిక-సాంస్కృతిక సందర్భాలను ప్రతిబింబించేలా రాష్ట్రాలు, గ్రామాలు ఉండేలా చూసుకున్నారు. ఈ సర్వే మొదట ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాఠశాలల ఉపాధ్యాయులు, నర్సులు, పంచాయతీ ఉద్యోగుల నుంచి డేటాను సేకరించారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సందర్భంగా 'చైల్డ్ మ్యారేజ్-ఫ్రీ వరల్డ్: బిల్డింగ్ ది కేస్ ఫర్ ప్రివెన్షన్, ప్రొటెక్షన్ అండ్ ప్రాసిక్యూషన్' అనే ఈ ఉన్నత స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. రిపబ్లిక్ ఆఫ్ సియెర్రా లియోన్ ప్రథమ మహిళ మరియు ఐక్యరాజ్యసమితికి సియెర్రా లియోన్ శాశ్వత మిషన్ అయిన ఓఏఎఫ్ఎల్ఏడీ చైర్‌పర్సన్ డాక్టర్ ఫాతిమా మౌడా బయో కెన్యాతో కలిసి, వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్, జస్టిస్ ఫర్ చిల్డ్రన్ వరల్డ్‌వైడ్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## 17 మంది టిటిపి ఉగ్రవాదుల్ని హతమార్చిన పాకిస్తాన్ భద్రతా దళాలు



**ఇస్లామాబాద్ - ప్రజా స్వేచ్ఛ**

టిటిపి (తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్తాన్)కి చెందిన ఉగ్రవాదుల్ని పాకిస్తాన్ భద్రతా దళాలు హతమార్చాయి. వాయువ్య ఖైబర్ ఫఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో పాక్ భద్రతా దళాలు, పోలీసులు జరిపిన సంయుక్త ఆపరేషన్‌లో నిషేధిత టిటిపి గ్రూపుతో సంబంధం ఉన్న 17 మంది ఉగ్రవాదుల్ని హతమార్చినట్లు పోలీసులు శనివారం తెలిపారు. శుక్రవారం ఫ్రాంటియర్ కార్ప్స్ (ఎఫ్‌సి), పోలీసులు సంయుక్తంగా నిఘా ఆపరేషన్‌ను నిర్వహించారని జిల్లా పోలీసు అధికారి కరక్ షాబాజ్ ఎలాహి తెలిపారు. టిటిపి, ముల్లా నజీర్ గ్రూపుతో సంబంధం ఉన్న ఉగ్రవాదుల ఉనికి గురించి విశ్వసనీయ సమాచారం అందిన తర్వాత కరాక్ జిల్లాలో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు అధికారి తెలిపారు. భద్రతా బలగాలు సమీపించగానే ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు చేశాయి. ఈ కాల్పుల్లో 17 మంది ఉగ్రవాదులు మృతి చెందారు. ఉగ్రవాదుల నుండి పెద్ద ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘర్షణల్లో సెక్యూరిటీ సిబ్బందిలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఉగ్రవాదులు తప్పించుకుని చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆశ్రయం పొందారని అనుమానం రావడంతో.. కరాక్ జిల్లా యంత్రాంగం దర్శఖేల్ సమీప గ్రామాల్లో కర్ఫ్యూ విధించింది.

## 'మేం నడిచే బాటలో నడుస్తారా'..

### -దళిత పిల్లలను అడ్డుకున్న వృద్ధురాలు..
### - కేసు నమోదు



**న్యూఢిల్లీ - ప్రజా స్వేచ్ఛ**

: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు కావస్తున్నా అంటరానితనం లాంటి అనాగరిక రుగ్మతలు ఇంకా పూర్తిగా రూపుమాయడం లేదు. ఇంకా చాలామంది దళితులను అంటరానివాళ్లుగా చూస్తున్నారు. తాజాగా తమిళనాడు రాష్ట్రం తంజావూరు తాలూకాలోని కొల్లంగరై గ్రామంలో అలాంటి ఘటనే చోటుచేసుకుంది.స్కూల్ నుంచి ఇళ్లకు వెళ్తున్న దళిత విద్యార్థులను మార్గమధ్యలో ఓ వృద్ధ మహిళ అడ్డుకుంది. 'మేం నడిచే బాటలో అంటరాని కులంలో పుట్టిన మీరు నడుస్తారా..?' అంటూ కట్టెపట్టుకుని అడ్డం తిరిగింది. పిల్లలను వెనక్కి పంపేసింది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలను పిల్లల్లో ఒకరు వీడియో తీశారు. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వృద్ధురాలి తీరుపై నెటిజన్‌లలో పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. కాగా స్కూల్ నుంచి ఇంటికి వెళ్లాలంటే దళితవాడకు చెందిన పిల్లలు చెరువు చుట్టూ తిరిగి ఒకటిన్నర కిలోమీటర్లు నడవాల్సి వస్తుంది. కానీ చెరువు ఇవతలివైపు దారిలో వెళ్తే అర్ధకిలోమీటర్ ప్రయాణంతో ఇళ్లకు చేరుకోవచ్చు. దాంతో బడి వదలగానే దళిత పిల్లలు దగ్గరిదారిలో వెళ్లేందుకు వచ్చారు. కానీ వృద్ధురాలు వారిని అడ్డుకుంది. వీడియో వైరల్ కావడంతో దళితుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేశారు. వృద్ధురాలిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని పోలీసులు తెలిపారు. అయితే వృద్ధురాలిని ఇంకా అదుపులోకి తీసుకోలేదని ఫిర్యాదుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## దేశంలో చొరబడేందుకు ఉగ్రవాదులు కాచుకుకూర్చున్నరు

### బీఎస్ఎఫ్ ఐజీ



**న్యూఢిల్లీ - ప్రజా స్వేచ్ఛ**

అంతర్జాతీయ సరిహద్దును దాటుకొని దేశంలోకి చొరబడేందుకు పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల చేస్తున్న ప్రయత్నాలను భారత సైన్యం ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. అయినా ఉగ్రవాదులు తమ ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నారు. తాజాగా నియంత్రణ రేఖ వెంబడి లాంచ్ ప్యాడ్స్ దగ్గర ఉగ్రమూకలు కాపు కాస్తున్నాయని బీఎస్ఎఫ్ ఐజీ అశోక్ యాదవ్ తెలిపారు.కశ్మీర్ లోయలోకి చొరబడేందుకు ఉగ్రమూకలు నియంత్రణ రేఖ వెంబడి కాపు కాస్తున్నాయని నిఘా వర్గాల నుంచి సమాచారం అందినట్లు ఆయన వెల్లడించారు. ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని, చొరబాటుయత్నాలను భగ్నం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. శీతాకాలం ప్రారంభానికి ముందు ఉగ్రముఠాలు కశ్మీర్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తుంటాయని అన్నారు.బాందిపొరా, కుప్వారా సెక్టార్లలోని ఎల్‌ఓసీ మీదుగా ఉన్న లాంచ్ ప్యాడ్‌లలో ఉగ్రవాదుల ఉనికి ఉన్నట్లు గుర్తించామని అశోక్ యాదవ్ తెలిపారు. ఉగ్రవాదులు కశ్మీర్‌లోకి చొరబడడానికి తగిన సమయం కోసం వేచి చూస్తున్నారని, అయితే వారి చొరబాటు యత్నాన్ని భగ్నం చేయడానికి జమ్ముకశ్మీర్‌లో బీఎస్ఎఫ్, సైన్యం అలర్ట్‌గా ఉన్నాయని చెప్పారు.

## సుప్రీంకోర్టులో 11 ఏళ్ల బాలుడు పిటిషన్




**న్యూఢిల్లీ- ప్రజా స్వేచ్ఛ**

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్షల విధానాన్ని సవాలు చేస్తూ, ఓ 11 ఏళ్ల బాలుడు ఏకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఢిల్లీ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సీఎం శ్రీ పాఠశాలల్లో 6, 7, 8 తరగతుల్లో ప్రవేశాలకు ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ పరీక్షలు ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టం-2009 స్ఫూర్తికి విరుద్ధమని జన్మేశ్ తన పిటిషన్‌లో స్పష్టం చేశాడు. తాను 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్నానని, జులై 23న ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ మేరకు సెప్టెంబర్ 13న పరీక్ష కూడా రాశానని తెలిపాడు. ఈ ప్రవేశ పరీక్షల విధానం వల్ల పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను తక్షణమే రద్దు చేసి, పరీక్షలకు బదులుగా లాటరీ పద్ధతిలో ప్రవేశాలు కల్పించాలని కోరాడు. కాగా, ఇటీవల ఢిల్లీలో భారీగా స్కూల్స్ ఫీజులు పెరిగిన విషయం తెలిసిందే. ఈ స్కూల్ ఫీజులను ఒక్కసారిగా పెంచడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా స్కూల్ ఎదుట బైఠాయించి నిరసనలు వ్యక్తం చేశారు. రేఖాగుప్తా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు రోజులు ఆందోళనలు మిన్నంటాయి. దీంతో తల్లిదండ్రుల డిమాండ్లకు తలొగ్గి అనధికారంగా ఫీజులు పెంచిన పాఠశాలలపై తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. కానీ బీజేపీ ప్రభుత్వాన్ని ఆయా పాఠశాలలు బేఖాతరు చేశాయని..సుప్రీంకోర్టులో పదకొండేండ్ల బాలుడు వేసిన పిటిషన్ ద్వారా తెటతెల్లమవుతుంది.

## జన్మహక్కు పౌరసత్వానికి ముగింపు పలకండి

### అమెరికా సుప్రీంకోర్టును కోరిన ట్రంప్



**వాషింగ్టన్ - ప్రజా స్వేచ్ఛ**

జన్మహక్కు పౌరసత్వాన్ని రద్దు చేయడానికి తాను చేసిన ప్రయత్నం చట్టబద్ధమా కాదా అనే విషయాన్ని సమీక్షించాల్సిందిగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆ దేశ సుప్రీంకోర్టును కోరారు. జన్మహక్కు పౌరసత్వానికి ముగింపు పలకాలని అభ్యర్థించారు. తద్వారా ఓ పెద్ద రాజ్యాంగపరమైన పోరుకు ఆయన నాంది పలికారు. జన్మహక్కు పౌరసత్వాన్ని రద్దు చేసే ప్రయత్నంలో భాగంగా ట్రంప్ గతంలో ఎగ్జిక్యూటివ్ ఆదేశం జారీ చేశారు. అయితే దీనిని అమెరికాలోని రెండు దిగువ కోర్టులో కొట్టివేశాయి. దీనిని సవాలు చేస్తూ న్యాయ శాఖ సుప్రీంకోర్టులో అప్పీలు చేసింది. జనవరిలో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మొదటి రోజే ట్రంప్ ఈ ఆదేశంపై సంతకం చేశారు. తల్లిదండ్రులలో కనీసం ఒకరు అమెరికా పౌరుడు లేదా పౌరురాలు కాకపోయినా లేదా చట్టబద్ధంగా శాశ్వతంగా దేశంలో నివసించకపోయినా వారికి అమెరికాలో పుట్టిన పిల్లలకు పౌరసత్వాన్ని నిరాకరించాలని ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా ప్రభుత్వ సంస్థలను ట్రంప్ ఆదేశించారు.దిగువ కోర్టులు ఇచ్చిన రూలింగ్ సరిహద్దు భద్రతను పట్టించుకోలేదని, అర్హత లేని వేలాది మందికి పౌరసత్వాన్ని పొడిగించిందని న్యాయ శాఖకు చెందిన న్యాయవాదులు తెలిపారు. కాగా ట్రంప్ జారీ చేసిన కార్యనిర్వాహక ఆదేశాన్ని వ్యతిరేకిస్తూ న్యాయస్థానాలలో పలు కేసులు దాఖలయ్యాయి. ట్రంప్ ఆదేశం అమెరికా రాజ్యాంగంలోని 14వ సవరణను ఉల్లంఘిస్తోందని పిటిషనర్లు వాదించారు.

## సోనమ్ వాంగ్‌చుక్ కు పాకిస్థాన్‌తో సంబంధాలు

(మొదటి తరువాయి)

అనుమానాస్పదంగా ఉన్నాయి. పాకిస్థాన్‌లో 'ది డాన్' నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. బంగ్లాదేశ్‌నూ సందర్శించారు. వాంగ్‌చుక్ స్వచ్ఛంద సంస్థకు విదేశీ నిధులపై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోంది. కేంద్రం, లద్దాఖ్ ప్రతినిధుల మధ్య చర్చలను అడ్డుకునేందుకు ఆయన యత్నించారు. ఈ నెల 25న ఇరుపక్షాల మధ్య సమావేశం ఉందని తెలిసీ.. తన నిరాహార దీక్షను కొనసాగించారు. సమావేశానికి ఒక రోజు ముందు రెచ్చగొట్టే వీడియోలు, ప్రకటనలు చేశారు. శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీసేందుకు ఉద్దేశపూర్వకంగా యత్నించారు. ఇది హింసకు, మరణాలకు దారితీసింది' అని డీజీపీ జామ్వాల్ తెలిపారు. లద్దాఖ్ హింసలో విదేశీ కుట్ర జరిగిందంటూ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్తా చేసిన ఆరోపణలపై డీజీపీ స్పందించారు. ఇటీ–వలి ఘటనల అనంతరం ముగ్గురు నేపాల్ పౌరులు బుల్లెట్ గాయాలతో ఆసుపత్రిలో చేరారని, మరికొందరి ప్రమేయం కూడా వెలుగులోకి వచ్చిందన్నారు. మొత్తం 50 మందిని అదుపులోకి తీసుకున్నట్లు– తెలిపారు. వారిలో దాదాపు 10–12 మందిని ప్రధాన నిందితులుగా అనుమానిస్తున్నట్టు– చెప్పారు. లద్దాఖ్‌కు రాష్ట్ర ప్రతిపత్తి కల్పించాలని, ఆ ప్రాంతాన్ని ఆరో షెడ్యూలు పరిధిలో చేర్చాలని కోరడంతో పాటు– పలు డిమాండ్ల సాధన కోసం సాగుతున్న ఉద్యమం ఇటీ–వల హింసాత్మకంగా మారిన విషయం తెలిసిందే. నలుగురు మృతిచెందగా.. 90 మంది గాయపడ్డారు. ఈ క్రమంలోనే వాంగ్‌చుక్‌ను శుక్రవారం జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఏ) కింద అరెస్టు చేసి వేరే ప్రాంతానికి తరలించారు. ఆయన అరెస్టును కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ సహా ప్రతిపక్షాలన్నీ ఖండించాయి.

## కొడంగల్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

(మొదటి తరువాయి)

కొడంగల్‌కు తిరుపతి రెడ్డి ముఖ్యమంత్రి. వార్డు మెంబర్ కూడా కాని తిరుపతి రెడ్డికి.. కలెక్టర్, ఎస్పీ వంగి వంగి దండాలు పెడుతున్నారు. అన్నదమ్ములు జేబులో కత్తెర పెట్టు–కుని తిరుగుతున్నారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులకు రేవంత్, తిరుపతి రెడ్డి రిబ్బన్ కట్ చేస్తున్నారు' అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. కమిషన్ల కోసమే రేవంత్ మూసీ ప్రాజెక్టు చేస్తానంటు–న్నారని మాజీ మంత్రి కేటీ–ఆర్ ఆరోపించారు. రూ.16వేల కోట్లతో అయిపోయే దానికి లక్షా 50 వేల కోట్లు ఎందుకని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. ఎలాన్ ప్రకారమే ఎంజీబీఎస్ బస్టాండ్‌ను ముంచారని ఫైర్ అయ్యారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను భయపెట్టేందుకే ఒకేసారి 15 గేట్లు– తెరిచారని అన్నారు. గతంలో ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎందుకు ఎంజీబీఎస్ బస్టాండ్ మునిగిందని ప్రశ్నించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో పొంగులేటి, మెగా కృష్ణారెడ్డికి దోచి పెడుతున్నారని ఆరోపించారు.

## తెలంగాణలో పలువురు ఐపీఎస్‌ల బదిలీ

(మొదటి తరువాయి)

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్, ప్రస్తుతం సీఐడీ అదనపు డీజీగా ఉన్న చారుసిన్హాకు ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతిలక్రాకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి నియమితులయ్యారు. ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్, పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీగా స్టీఫెన్ రవీంద్ర, గ్రేహౌండ్స్ ఆక్టోపస్ అదనపు డిజీగా అనిల్ కుమార్, మల్టీజోన్ 2 ఐజీగా డీఎస్ చౌహాన్, విపత్తు నిర్వహణ, ఫైర్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్ హైదరాబాద్ నేర విభాగ అదనపు సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ జాయింట్ కమిషనర్‌గా తఫ్సీర్ ఇక్బాల్, సిద్దిపేట కమిషనర్‌గా ఎస్.ఎమ్ విజయ్ కుమార్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, నారాయణపేట ఎస్పీగా జి. వినీత్, ఎల్బీనగర్ డీసీపీగా బి. అనురాధ, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సీహెచ్ ప్రవీణ్ కుమార్, రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, వెస్ట్ జోన్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్, మాదాపూర్ డీసీపీగా రితు రాజ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ ఛైర్మన్‌గా రవి గుప్తా నియమితులయ్యారు. తెలంగాణ డీజీపీగా ఇప్పటికే బత్తుల శివధర్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. అయితే, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తీరు ఇటీవల వివాదాస్పదంగా మారింది. దీంతో అతడిపై తాజాగా బదిలీ వేటు పడింది. ఈ నేపథ్యంలో సిరిసిల్ల కలెక్టర్‌గా హరితను నియమించారు. ఇక, హైదరాబాద్ సీపీగా పని చేసిన సివిఆనంద్‌ను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది. అతడికి హోంశాఖ సెక్రటరీగా బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## ఓటు చోరీతోనే ప్రధాని అయిన మోడీ

(మొదటి తరువాయి)

టీపీసీసీ చేపడుతుందని తెలిపారు. ఓట్ చోరీకి బీజేపీ పాల్పడిందని ఆరోపించారు. ఇవా(శనివారం) గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఓటు– చోరీతోనే తెలంగాణలో బీజేపీ 8 మంది పార్లమెంట్ సభ్యులు గెలిచారని తాను పాదయాత్రలో చెప్పానని అన్నారు. ఓటు– చోరీపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఇప్పటివరకు ఎందుకు స్పందించ లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎంపీ ఈటల రాజేందర్ మూడు లక్షల ఓట్ల గెలుపు వెనుక ఓటు– చోరీ ఉందని ఆరోపించారు. ఓటు– చోరీతో ప్రజాస్వామ్యానికి విఘాతమని చెప్పుకొచ్చారు మహేష్ కుమార్ గౌడ్. ఓటు– చోరీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పవర్ ఆఫ్ ఓటు–కి దెబ్బ తగులుతోందని చెప్పుకొచ్చారు. దేశంలో 80 శాతం మంది ప్రజలు ఓటు– చోరీ జరిగిందని నమ్ముతున్నారని తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ఓటు– చోరీపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు– చోరీ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటు– చోరీని అరికట్టాలని కోరారు. ఓటు– చోరీ సంతకాల సేకరణలో జర్నలిస్టులు, మేధావులు పాల్గొనాలని సూచించారు. బీహార్‌లో మూకుమ్మడిగా ఓట్లను తొలగించారని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

## యూపీ సీఎం వార్నింగ్

(మొదటి తరువాయి)

మేం అందరికీ భద్రత కల్పిస్తాం. కానీ కొందరు భద్రతకు భంగం కలిగించే సాహసం చేస్తున్నారు. అమాయక పౌరులపై దాడులకు పాల్పడుతున్నారు. అలాంటి వారిపై రాబోయే తరాలకు కూడా గుర్తుండేలా తగిన చర్యలు తీసుకుంటాం' అని యోగీ అదిత్యనాథ్ వ్యాఖ్యానించారు.పండుగలు, సంబరాల సందర్భంగా సుహృద్భావ వాతావరణాన్ని చెడగొట్టడం మంచి పద్ధతి కాదని యోగీ అన్నారు. 'పండుగలు, సంబరాల సందర్భంగా మంచి వాతావరణాన్ని చెడగొట్టడం ఆమోదయోగ్యం కాదు. నేను మళ్లీ చెబుతున్నా.. ఎవరైనా రోడ్లపైకి వచ్చి అల్లర్లను సృష్టిస్తే వాళ్లు అందుకు తగిన మూల్యం చెల్లించక తప్పదు' అని హెచ్చరించారు.

## స్థానిక ఎన్నికలపై ఈసీ కసరత్తు

(మొదటి తరువాయి)

ఉన్నతాధికారులతో కీలక సమావేశం నిర్వహించింది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం నిర్వహించింది. ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదినీ భేటీ– అయ్యారు. ఈ సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, అదనపు డీజీ మహేశ్ భగవత్, పంచాయతీరాజ్, ఆర్థిక శాఖల ముఖ్యకార్యదర్శులు, ఎక్సైజ్ కమిషనర్ తదితరులు హాజరయ్యారు.

# ఐక్యరాజ్యసమితిలో మరోమారు పాక్ ప్రేలాపనలు

(మొదటి తరువాయి)

వ్యాఖ్యలను భారత్ తిప్పికొట్టింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్.. అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలు చెబుతోందని పేర్కొంది. పాక్ ప్రధాని వ్యాఖ్యలపై భారత దౌత్యవేత్త పేటల్ గ్లహోత్ స్పందిస్తూ.. తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్.. అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలు చెప్పడానికి సిగ్గుపడదు. అయితే, ఏ స్థాయిలోనూ వాస్తవాలను వారి అబద్ధాలు దాచలేవు. ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంలో మునిగిపోయింది. ఉగ్రవాదంపై యుద్ధంలో భాగస్వామిగా నటిస్తూనే.. ఒక దశాబ్దం పాటూ ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం కల్పించింది' అంటూ వ్యాఖ్యానించారు. పాక్ ప్రాయోజిత ఉగ్రవాద సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ జమ్ము కశ్మీర్‌లో ఊచకోతకు పాల్పడింది. ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. మే 10న యుద్ధం ముగించాలంటూ పాక్ సైన్యమే భారత్‌ను వేడుకుంది. కానీ వాళ్లు (పాక్‌ను ఉద్దేశిస్తూ) మేము యుద్ధంలో గెలిచాము అంటూ, శాంతిని నెలకొల్పామంటూ చెప్పుకుంటు–న్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన రన్‌వేలు, హ్యాంగర్లను పాక్ విజయంగా భావిస్తే.. దాయాది దేశం దాన్ని ఆస్వాదించొచ్చు. భారత్‌లోని అమాయక పౌరులపై జరిగిన దాడికి పాక్ బాధ్యత వహించాలి. పాక్ నిజంగా శాంతిని కోరుకుంటే.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం ఆపి భారత్ కోరుకున్న ఉగ్రవాదులను అప్పగించాలి. అణు బెదిరింపులతో ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని భారత్ ఎప్పటికీ సహించదు. అలాంటి వాటికి తలొగ్గదు' అని పేటల్ గ్లహోత్ స్పష్టం చేశారు. అంతకుముందు ఐరాసలో పాక్ ప్రధాని మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. భారత్–పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరేందుకు ట్రంప్ సాహసోపేత చొరవ ప్రశంసనీయమన్నారు. ట్రంప్ చర్యలు, నిర్ణయాలతో దక్షిణాసియాలో పెద్ద ముప్పు తప్పిందని వ్యాఖ్యానించారు. ప్రపంచ వ్యాప్తంగా పలు వివాదాల ముగింపునకు ట్రంప్ నిజాయితీగా కృషి చేస్తున్నారంటూ చెప్పుకొచ్చారు. ఆయన ప్రపంచంలో శాంతి ఉండాలని కోరుకుంటు–న్నారని వ్యాఖ్యానించారు. ఆయన జోక్యం చేసుకోకపోయి ఉంటే భారత్–పాక్‌ల మధ్య పూర్తిస్థాయి యుద్ధం జరిగేదంటూ చెప్పుకొచ్చారు. దక్షిణాసియాలో శాంతి స్థాపనకు ట్రంప్ చేసిన విశేష కృషికి గాను పాక్.. ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేసినట్లు– పాక్ ప్రధాని చెప్పారు. అనంతరం సింధు జలాలు, కశ్మీర్ అంశంపై షరీఫ్ మాట్లాడుతూ.. సింధు నదీ జలాల ఒప్పందాన్ని భారత్ ఏకపక్షంగా రద్దు చేసిందని వ్యాఖ్యానించారు. 'సింధు నది జలాల విషయంలో భారత్ తీసుకున్న చర్యలు అంతర్జాతీయ చట్టాల్ని ఉల్లంఘిస్తున్నాయి. ఇది యుద్ధ చర్యతో సమానం. కశ్మీర్ సహా అన్ని వివాదాస్పద అంశాలపై భారత్‌తో సమగ్ర చర్చలకు సిద్ధంగా ఉన్నాం. ఉగ్రవాదాన్ని పాక్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది' అని తెలిపారు. కాగా, పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాక్‌తో సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

# స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు

(మొదటి తరువాయి)

ఏటీసీలుగా ప్రభుత్వం మార్చింది.. చదవుతో పాటు– విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించాలి అన్నారు. స్టూడెంట్స్‌కు చదువుతో పాటు– నైపుణ్యం కూడా అవసరం.. యువతలో నైపుణ్యాలు పెంపు కోసం టాటా సంస్థతో చర్చలు జరిపామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నైపుణ్యల కోసమే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రూ. 2,400 కోట్ల ఖర్చు పెట్టి ఏటీసీలను అందుబాటులోకి తెచ్చాం.. సంకల్పం ఉంటే సాధ్యం కానిదంటూ ఏమీ లేదు.. టాటా సహకారంతో ఏటీ–సీలను అభివృద్ధి చేశామన్నారు. సరైన స్కిల్ ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు నాతో చెప్పారు.. త్వరలోనే మరో 53 ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నాం.. భవిష్యత్ లో మొత్తం 116 ఏటీసీలనను నెలకొల్పబోతున్నామని చెప్పుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఇంజనీరింగ్ పట్టా కూడా నాలుక గీసుకోవడానికి పనికి రాదు అని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. సాంకేతకి నైపుణ్యం ఉంటే జపాన్,జర్మనీలు కళ్లకు అద్దుకుని తీసుకుం టున్నారని అన్నారు. అయితే, గత పాలకుల నిర్లక్ష్యంతో పదేళ్లు ఏం జరగలేదు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేవలం ఇంగ్లీష్ నైపుణ్యం ఉంటే సరిపోదన్నారు. రాష్ట్రం వచ్చి పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు.. చైనా, జపాన్ లాంటి దేశాలు మన ముందు మోకరిల్లే పరిస్థితులు వస్తాయి.. చదుదు ఒక్కటే మీ తలరాతను మారుస్తుందని ఆయన తెలిపారు. కేవలం సాఫ్ట్ వేర్ కోర్సులతోనే ఉద్యోగాలు



వస్తాయని అనుకోవద్దు అని సూచించారు. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి రూ. 2 వేల స్టయిఫండ్ ఇస్తామన్నారు. విద్యార్థులే గంజాయి వ్యాపారం చేసే పరిస్థితి వచ్చింది.. వ్యసనాల బారిన పడితే తల్లిదండ్రుల బాధను మీరు అంచనా వేయలేరని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు. 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు– నైపుణ్యాలు అవసరమని భావించామన్నారు. యువతలో స్కిల్స్ పెంచడం కోసం టాటా టెక్నాలజీస్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేసినట్లు– వివరించారు. ఆటో మొబైల్ ఇండస్ట్రీలో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. కానీ పరిశ్రమకు అవసరమైన స్కిల్స్ యువతలో లేవు. రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు అన్నారు. రూ.2400 కోట్ల వ్యయంతో 65 ఏటీసీలను ఏర్పాటు– చేశాం. ఒక్కొక్క దాంట్లో సుమారు 200 మంది ప్రవేశాలు పొందుతున్నారు. వీటిలో శిక్షణ పొందుతున్న అందరికీ ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఇదే స్ఫూర్తితో మరో 51 ఏటీసీలను మంజూరు చేస్తున్నాం. నిరుద్యోగుల పోరాటం వల్లే మనకు తెలంగాణ సాకారమైంది. రాష్ట్రం వచ్చాక పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ , స్కిల్, స్పోర్ట్స్ యూనివర్శిటీలకు శ్రీకారం చుట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయని.. టెక్నికల్ స్కిల్స్ లేకపోతే ఈ రోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి ఉందన్నారు. కార్పొరేట్ కంపెనీల్లో కూడా లేని ఎక్విప్మెంట్ ఏటీసీల్లో ఉందన్నారు. ఒక్కో ఏటీసీలో 170 నుంచి 200 మంది జాయిన్ అవుతారని తెలిపారు. ఏటీసీల్లో –ట్రైనింగ్ తీసుకున్నవారిలో 90 శాతం మందికి మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే యువతకు చదువుతో పాటు– స్కిల్స్ ఉండాలని సూచించారు. నిరుద్యోగుల పోరాటం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమైందని కానీ సొంత రాష్ట్రంలో పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నేరవేరలేదన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, టాటా గ్రూప్ సంయుక్తంగా ఏర్పాటు– చేసిన 65 ఏటీ–సీలను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు.

# మూసి ఉగ్రరూపం

(మొదటి తరువాయి)

ప్లాట్‌ఫామ్‌లు వరద నీటితో మునిగిపోయాయి. చాదర్‌ఘాట్ లోయర్ బ్రిడ్జి పైనుంచి మూసీ వరద ప్రవహిస్తున్నది. ముసారంబాగ్ బ్రిడ్జి పైనుంచి 10 అడుగుల ఎత్తులో వరద పారుతున్నది. మూసీ చుట్టుపక్కల కాలనీలు, బస్తీల్లోకి వరద ముంచెత్తింది. భారీ వర్షాలతో హైదరాబాద్ నగరాన్ని వరదలు ముంచెత్తుతున్నాయి. మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. పురానాపూల్ బ్రిడ్జి వద్ద మూసీ ఏకంగా 13 ఫీట్ల ఎత్తుతో పొంగిపొర్లుతోంది. గడిచిన 30 ఏళ్లలో మూసీకి ఈ స్థాయిలో వరద రావడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు. మూసీ వరద తాకిడికి పలు ప్రాంతాల్లో గుడులు కూడా మునిగిపోయాయి. పురానాపూల్ దగ్గర ఓ శివాలయంలో పూజారి కుటుంబం చిక్కుకుంది. వాళ్లు తమను ఆదుకోవాలని ఆర్తనాదాలు చేస్తున్నారు. ఈ క్రమంలో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది వారికి అల్పాహారం అందించారు. వారిని బయటికి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఎంజీబీఎస్ బస్టాండ్‌కు వెళ్లే రెండు వంతెనల పైనుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దాంతో ఆ బస్టాండును అధికారులు తాత్కాలికంగా మూసేశారు. మరోవైపు చాదర్‌ఘాట్ వద్ద చిన్నవంతెనపై వరద ప్రమాదకరంగా ప్రవహిస్తుండటంతో ఆ వంతెనపై నుంచి రాకపోకలను నిలిపేశారు. దాంతో పెద్ద వంతెన పైనుంచే రాకపోకలు కొనసాగుతున్నాయి. ఫలితంగా చాదర్‌ఘాట్ పరిసర ప్రాంతాల్లో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. మరోవైపు మూసారాంబాగ్ వద్ద మూసీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. దాంతో అంబర్‌పేట్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారిని అధికారులు మూసేశారు. మూసారాంబాగ్ పాత వంతెనపై 10 అడుగుల మేర వరద ప్రవహిస్తోంది. నిర్మాణంలో ఉన్న వంతెనను కూడా తాకుతూ వరద ప్రవాహం కొనసాగుతోంది. దాంతో వరద నీటిలో కొత్త వంతెన నిర్మాణ సామాగ్రి కొట్టు–కుపోయింది. మూసీ నది ఉప్పొంగి ప్రవహించడంతో దీంతో హైదరాబాద్ నగరంలోని మూసీ పరివాహక ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రెవెన్యూ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతున్నాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు.ఎంజీబీఎస్‌కు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.హైదరాబాద్‌లోని జంట జలశయాలు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. నగరంలోని మహాత్మాగాంధీ బస్సు స్టేషన్‌కు వరద ప్రవాహం పోటెత్తడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి హైడ్రా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రిటర్నింగ్ వాల్ పడిపోవడంతో ఎంజీబీఎస్‌కు వరద పోటెత్తిందని చెప్పుకొచ్చారు. ఎంజీబీఎస్‌లో డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయని రంగనాథ్ తెలిపారు. ప్రస్తుతం ఎంజీబీఎస్‌లో వరద పరిస్థితి అదుపులోకి వచ్చిందని పేర్కొన్నారు. బాధితుల కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు– చేశామని వివరించారు. వరద తగ్గే వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని సూచించారు. మూసీ పరివాహ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అప్రమత్తం చేశారు.


## టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట

(మొదటి తరువాయి)

తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్నట్టు– తెలుస్తోంది. రాత్రి 7:45 గంటలకు ఈ తొక్కిసలాట చోటుచేసుకుంది. ర్యాలీలో 30,000 మందికి పైగా జనం పాల్గొన్నట్టు– చెబుతున్నారు. విజయ్‌ను చూసేందుకు ఒక భవంతి పిట్టగోడపై పలువురు చేరడంతో పిట్టగోడ కుప్పకూలిందని, దీంతో పలువురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని తెలుస్తోంది. దీంతో కొంత గందరగోళం, తొక్కిసలాట జరిగిందని తెలుస్తోంది. దీంతో విజయ్ తన ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. వేదిక పైనుంచి తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రచార సభలో పాల్గొనేందుకు కరూర్‌కు మధ్యాహ్నం రావాలల్సి ఉంది. ఆలస్యంగా రావడంతో ఉదయం నుంచి వేచిచూస్తున్నజనం ఒక్కసారిగా ఎగబడడంతో తొక్కిసలాట చోటు–చేసుకుంది. కరూర్‌లో జరిగిన ఘటనలో ఇప్పటి వరకు 31 మంది మృతి చెందినట్టు– సమాచారం. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు– తెలుస్తోంది. వీరిలో పార్టీ కార్యకర్తలతోపాటు ఆరుగురు చిన్నారులు కూడా ఉన్నారు. పదివేల మందితో ర్యాలీకోసం టివికె అనుమతి తీసుకుంది. అయితే కరూర్‌లో విజయ్ నిర్వహించిన ప్రచార సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆయన ప్రసంగిస్తున్న సమయంలో వారిని నియంత్రించడం కష్టంగా మారింది. దీంతో తొక్కిసలాట పరిస్థితి ఏర్పడింది. అనేక మంది స్పృహతప్పి పడిపోయారు. పరిస్థితి గమనించిన ఆయన.. ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. భారీ సమూహంలో అతికష్టం మీద అక్కడికి చేరుకున్న అంబులెన్సుల్లో బాధితులను ఆసుపత్రులకు తరలించారు. జనం భారీగా తరలిరావడంతో అంబులెన్స్‌లు వెళ్లడానికి కూడా దారిలేకుండా పోయింది. ఈ క్రమంలో తోణ సాయం అందక పలువురు మరణించారు. తమిళనాడులో తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ స్పందించారు. కరూర్‌లో ప్రచార సభలో దురదృష్టకర సంఘటన తీవ్రంగా కలచివేసింది. బాధిత కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. కష్ట సమయంలో వారికి మనోధైర్యం అందించాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'కరూర్ నుంచి వస్తోన్న సమాచారం ఆందోళన కలిగిస్తోంది. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు అన్ని రకాల సాయం అందించాలని ఆరోగ్యశాఖ మంత్రి, కలెక్టర్‌కు సూచించా. కరూర్‌లో సాధారణ పరిస్థితులు తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించా. వైద్యులు, పోలీసులకు సహకరించాలని కరూర్ పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నానని ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

## సంపాదకీయం

# మూసీ విశ్వరూపం!



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ఈ నగరానికి ఏమయ్యింది...ఎందుకిలా వణుకుతోంది. హైదరాబాద్ పరిస్థితి ఇంత దారుణంగా తయారు కావడానికి కారణం ఎవరు. మూసీ ఉప్పొంగడంతో కాలనీలు అన్నీ నీట మునిగాయి. మూసీ పరివాహకం ఉప్పొంగి ప్రవహిస్తోంది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ వద్ద మూసీ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. మూసీలో నీటి ప్రవాహం కొనసాగుతుండటంతో ఎంజీబీఎస్ ప్రాంగణంలోకి భారీగా వరద చేరింది. బస్టాండ్ పరిసర ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. దీంతో ఇక్కడి నుంచి బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. శుక్రవారం కురిసిన వర్షానికి ముసారాంబాగ్, చాదర్‌ఘాట్ వంతెనలపై నుంచి మూసీ ఉప్పొంగి ప్రవహిస్తోంది. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. ఇకపోతే నిరంతరాయంగా మూసీ ప్రవహిస్తే హైదరాబాద్‌కు కళ వస్తుంది. నగరం మధ్యలో నది ప్రవహిస్తే ఎంత సుందరంగా ఉంటుందో ఇప్పుడు కళ్లకు కనిపిస్తోంది. వరుసగా కొన్నిరోజుల నుంచి కురుస్తున్న వానల కారణంగా మూసీ ఉప్పొంగుతోంది. ఇప్పుడే హైడ్రా ఎందుకన్న చర్చ జరగాలి. మూసీ ప్రక్షాళన ఎందుకన్న చర్చ జరగాలి.ఎక్కడిక్కడ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో నాలాలు ఉప్పొంగు తున్నాయి. హైదరాబాద్ రోడ్లు వాగులను తలపిస్తున్నాయి. ఇప్పుడు మూసీ ఉధృతితో చుట్టుపక్కల ఆక్రమణలు కొట్టుకు పోయాయి. హైడ్రా దాడులతో అనేక మంచి పనులు జరిగాయి. ఆక్రమణల చెరవీడుతోంది. బతుకమ్మకుంట కొంతయినా కళ సంతరించుకుంది. నాలాలపై ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ వ్యవస్థను బాగుచేయాల్సి ఉంది. హైడ్రా ఎంతగా దూకుడు ప్రదర్శిస్తే ప్రభుత్వంపై అంతగా వ్యతిరేకత వస్తుందన్న భావనలో బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఉన్నాయి. అందుకే పేదలకు మద్దతుగా మాట్లాడుతున్నాయి. అగ్గి రాజేసేలా మాట్లాడుతున్నాయి. ఎక్కడ లేని మొసలి కన్నీరు కారుస్తున్నాయి. ప్రజలు తిరుగుబాటు చేయాలని కోరుకుంటున్నాయి. ఆక్రమణలు కూల్చాల్సిందే అని ఆనాడు కెసిఆర్ గట్టిగానే అన్నారు. దీనికి సమాధానం చెప్పాలని మరోవైపు కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. మొత్తంగా ఎవరికి వారు రాజకీయ కోణంలో తమకు లాభమా కాదా అనన ధోరణిలో మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో దశాబ్దాలుగా మూసీ ఆక్రమణలు జరిగాయి. ఓ నది కాస్తా.. చిన్న మురికి కాలువగా మారిపోయింది. ఇప్పుడు అది ఎలా ఉండేదో తాజా వరదలతో స్పష్టంగా తెలుస్తోంది. మూసీ ప్రవాహంతో అందులో ఉన్న వారు బయటకు రాక తప్పలేదు. అక్కడి నిర్వాసితులకు నష్టపరిహారం...పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. అయినా అక్కడ కూల్చివేతల వల్ల జరిగే నెగెటివ్ ప్రచారం అంతా ఇంతా కాదు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అయితే అందరికన్నా బిఆర్ఎస్ రాజకీయ లబ్ది పొందేలా చూస్తున్నది. వివిధ అంశాలపై ఎదురుదాడి చేయడం ద్వారా తమపై వచ్చిన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. హైడ్రాతో రేవంత్‌రెడ్డికి చెడ్డపేరు వస్తుందని, అది తమకు కలసి వస్తుందని భావిస్తోంది. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఇప్పుడు విపక్ష బీఆర్ఎస్ ఏకపక్ష దాడి చేస్తోంది. కూల్చివేతల కారణంగా ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే స్థాయికి వచ్చారని అంటున్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విషయంలో ఏ మాత్రం తగ్గడం లేదు. తదుపరి మూసీ పరివాహక ప్రాంతాన్ని టార్గెట్ గా పెట్టుకుంది. అయితే చాలా కాలంగా మూసీని ఆక్రమించుకుని ఉంటున్నారు కాబట్టి వరదలు వస్తే ఏమిటో ఇప్పుడు తెలిసి వస్తోంది. విపక్షాలు రాజకీయం చేయకుండా మూసీ ప్రవాహాలను చూడాలి. మూసారాం బాగ్ బ్రిడ్జి మూసేసారు. చాదర్‌ఘాట్ బ్రిడ్జి మూసేసారు. మూసీ ఉప్పొంగడంతో పలుచోట్ల రాకపోకలునిలిచి పోయాయి. అందుకే హైడ్రా తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న కార్యక్రమాల వల్ల ఉపయోగం ఏమిటో ప్రజలకు ఖచ్చితంగా తెలుసని ధీమాగా ఉన్నారు. నిజంగా మూసీ పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి.. అనుకున్న విధంగా ప్రాజెక్టును పట్టాలెక్కిస్తే.. రివర్ సిటీగా హైదరాబాద్ మారిపోతుంది. బ్యూటిఫుల్ లుక్ వస్తుంది. చెరువులు, నాలాల ఆక్రమణలు లేకపోతే.. ఎంత వర్షం పడినా ముంపు ఉండదు. ఐదేళ్ల కిందట హైదరాబాద్‌లో అతి భారీ వర్షం కురిసింది. ఎంత అంటే.. ఎప్పుడూ నీళ్లు చూడని రోడ్లు కూడా నదుల్లా పారాయి. పదుల సంఖ్యలో జనం కొట్టుకుపోయారు. హైదరాబాద్‌లోని సగం ఇళ్లు నీట మునిగాయి. అంత వరద వందేళ్లలో రాలేదని అప్పటి ప్రభుత్వం చెప్పింది. నాలాలు కబ్జాకు గురయ్యాయని.. చెరువుల్ని కబ్జా చేశారని అన్నింటినీ క్లియర్ చేసి..మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా చూస్తామని ప్రకటించారు. ఇప్పుడు అంతకుమించి వర్షం పడింది. మూసీ గర్జిస్తోంది. హైదరాబాద్ అంతటా రోడ్లు వాగుల్లా మారుతున్నాయి. గతేడాది వరదల కారణంగా ఖమ్మం, విజయవాడ ప్రజలు ఎంతగా నష్టపోయారో చూశాం. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసుకోవాలి. ఖచ్చితంగా చెరువుల్ని.. నాలాల్ని.. కాపాడుకోవాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారు. దీని వల్ల ప్రభుత్వానికి మద్దతు లభిస్తోంది. మూసీ విషయంలో నిరుపేదలకు ప్రత్యామ్నాయం చూపించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది కాబట్టి.. అక్కడా వ్యతిరేకత రాదని.. వచ్చినా మిగతా ప్రజల మద్దతు ఎక్కువ ఉంటుందని భావిస్తున్నారు. ఈ వరదలతో అయినా మూసీ ఆక్రమణదారులు కళ్లు తెరవాలి. మూసీని వదిలి బయటకు రావాలి.

# ఇజ్రాయిల్ పుట్‌బాల్ టీంను బ్యాన్ చేయాలి:




హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ

గాజాపై ఇజ్రాయిల్ దేశ సైన్యాలు మారణోమం సృష్టించిన విషయం తెలిసిందే. వైమానిక దాడులతో విరుచుపడుతూ అనేక మంది అమాయకులను బలితీసుకుంది. ఇండ్లు, దవాఖాన్లు అనే తేడా లేకుండా విచాక్షణరహితం కాల్పులు జరుపుతోంది. గాజాకు మానవత సాయంగా పలు దేశాలు ఆహార పదార్థాలు సరఫరా చేస్తున్నాయి. ఆ వాహనాలను అడ్డుకోవడంతో పాటు ఆహారం కోసం క్యూలైన్లలో వేచి ఉన్న బాధితులపై ఇజ్రాయిల్ సైన్యాలు కర్కష్కంగా కాల్పులు జరిపిన ఉదంతాలలో అనేక మంది చిన్నారులు చనిపోయారు. అంతేకాకుండా ప్రజలకు నిలువనీడ లేకుండా అనేక భవనాలను నేలమట్టం చేశాయి. దీంతో గాజాలో ఎటుచూసినా బూడిద దిబ్బల కన్పిస్తున్నాయి. ఆ శిథిలాల కిందపడి అనేకమంది మృతి చెందగా..మృతదేహాలు గుట్టలుగుట్టలుగా బయటపడ్డాయి. మరోవైపు గాజాపై ఇజ్రాయిల్ దుశ్చర్యలను ప్రపంచదేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. వెంటనే ఇజ్రాయిల్ గాజాతో యుద్ధం ఆపేయాలని ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. ఇటీవల పాలస్తీనా దేశాన్ని గుర్తిస్తూ బ్రిటన్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్ తోపాటు పలు దేశాలు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. అంతేకాకుండా గాజాలో ఇజ్రాయిల్ దురాగాతాలను నిరసిస్తూ పలు దేశాల్లో నిరసన ప్రదర్శనలు కూడా జరిగాయి. ఈ నేపథ్యంలో తాజాగా గాజాపై యుద్ధాన్ని కొనసాగిస్తున్నందుకు ఇజ్రాయిల్ పై తుర్కియేలో నిరసనలు మిన్నంటాయి. వచ్చే ఏడాదిలో జరిగే పుట్ బాల్ వరల్డ్ కప్ టోర్నీలో ఇజ్రాయిల్ పుట్ బాల్ జట్టు ఆడకుండా నిషేధం విధించాలని ఆందోళనకారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు తుర్కియే ఫుట్‌బాల్ సమాఖ్య అధ్యక్షుడు ఇబ్రహీం హసియోస్మానోగ్లు శుక్రవారం అంతర్జాతీయ ఫుట్‌బాల్ నాయకులకు ఒక లేఖ పంపారు, "ఇప్పుడు FIFA, UEFA చర్య తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది" అని కోరారు

# బహుళపక్ష వాణిజ్య వ్యవస్థను బ్రిక్స్ కాపాడుకోవాలి

## విదేశాంగమంత్రి జై శంకర్ పిలుపు





న్యూయార్క్ -ప్రజా స్వేచ్ఛ


రక్షణవాదం, టారిఫ్‌ల అస్థిరత పెరుగుతున్న నేపథ్యంలో బహుళపక్ష వాణిజ్య వ్యవస్థను కాపాడుకోవాల్సి వుందని విదేశాంగ మంత్రి జై శంకర్ బ్రిక్స్‌ను కోరారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా న్యూయార్క్‌లో జరిగిన బ్రిక్స్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. "బహుళపక్షవాదం తీవ్ర ఒత్తిళ్ళకు లోనవుతున్నపుడు సహేతుకమైన, నిర్మాణాత్మకమైన మార్పునకు బలమైన స్వరంగా బ్రిక్స్ ధృఢంగా నిలబడింది." అని జై శంకర్ సోషల్ మీడియా పోస్టులో వ్యాఖ్యానించారు. "కల్లోలితమైన ప్రపంచంలో బ్రిక్స్, శాంతి స్థాపన, చర్చలు, దౌత్యం, అంతర్జాతీయ చట్టాలకు కట్టుబడి వుండాలి." అని ఆయన పేర్కొన్నారు. "పెరుగుతున్న రక్షణవాదం, టారిఫ్‌ల అస్థిరత, టారిఫ్‌యేతర అడ్డంకుల ప్రభావం వాణిజ్యాన్ని ప్రభావితం చేస్తున్నపుడు బ్రిక్స్ కచ్చితంగా బహుళపక్ష వాణిజ్య వ్యవస్థను పరిరక్షించాల్సి వుంది." అని ఆయన పేర్కొన్నారు.

భారత్‌పై అమెరికా 50శాతం టారిఫ్‌లు విధించిన నేపథ్యంలో జై శంకర్ వ్యాఖ్యలు వెలువడ్డాయి. ఐక్యరాజ్య సమితి ముఖ్యంగా భద్రతా మండలి ని సమగ్రంగా సంస్కరించాల్సి వుందని ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం బ్రిక్స్ కృషి చేయాలన్నారు. సాంకేతికత, వినూత్న ఆవిష్కరణలు బ్రిక్స్ సహకారం తదుపరిదశను నిర్వచిస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. వచ్చే ఏడాది బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు భారత్ చేపట్టనున్న నేపథ్యంలో ఆహారం, ఇంధన భద్రతపై, అలాగే వాతావరణ మార్పులు, సుస్థిర అభివృద్ధిపై తాము ప్రధానంగా దృష్టి కేంద్రీకరించనున్నట్లు చెప్పారు.

# స్థానికం వాయిదా వేస్తే నష్టమేంటి?



**చట్ట ప్రకారమే ముందుకెళ్లండి**
**42 శాతం బీసీ రిజర్వేషన్ల జీవో చట్టబద్ధతను ప్రశ్నిస్తున్నాం**
**బిల్లుకు గవర్నర్ ఆమోదం దక్కకుండానే జీవో ఏంటి?**
**నోటిఫికేషన్‌కు ముందే పిటిషన్ వచ్చింది**
**విచారించి ప్రభుత్వానికి ఉత్తర్వులిస్తాం**
**రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలి**
**విచారణ అక్టోబర్ 8కి వాయిదా : హైకోర్టు**



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ


బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో చట్టప్రకారమే ముందుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో చట్టబద్ధతను ప్రశ్నించింది. ఎన్నికల నిర్వహణను రెండు, మూడు నెలలు వాయిదా వేస్తే నష్టమేంటి? అని అడిగింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాకముందే హైకోర్టులో పిటిషన్ దాఖలైంది కాబట్టి విచారణ చేస్తామనీ, ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేస్తామని స్పష్టం చేసింది. విచారణను అక్టోబర్ 8వ తేదీకి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న జీవో 9ని జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన బుట్టెంగారి మాధవరెడ్డి, ఇతరులు వేర్వేరుగా వేసిన అత్యవసర హౌస్‌మోషన్ పిటిషన్లను న్యాయమూర్తులు జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలి, జస్టిస్ విజయసేన్‌రెడ్డితో కూడిన డివిజన్ బెంచ్ శనివారం సాయంత్రం సుధీర్ఘంగా విచారించింది. అక్టోబర్ 8వ తేదీలోగా కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులైన బీసీ సంక్షేమ, పంచాయతీరాజ్, సాధారణ పరిపాలన, న్యాయ శాఖల ముఖ్య కార్యదర్శులకు, రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులను ఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబర్ 8కి వాయిదా వేస్తున్నప్పటికీ ఈలోగా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినా, ఈ పిటిషన్లపై విచారణ చేసి తీర్పు చెబుతామని చెప్పింది. పంచాయతీరాజ్ చట్టంలోని 285-ఎ సెక్షన్‌ను సవరిస్తూ ప్రభుత్వం, అసెంబ్లీ ఆమోదిస్తే సరిపోదనీ, గవర్నర్ బిల్లును ఆమోదించకుండానే బీసీ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9ని ఎలా జారీ చేస్తుందని ప్రశ్నించింది. తాము పిటిషన్లల్లోని మెరిట్స్‌లోకి వెళ్లడం లేదనీ, న్యాయపరమైన అంశాలకే పరిమితమై ప్రశ్నలు వేస్తున్నామని స్పష్టం చేసింది. గవర్నరు ఆమోదం లేకుండా జీవో ఎలా జారీ చేస్తారు? చట్టానికి విరుద్ధంగా రిజర్వేషన్ల జీవో ఇవ్వడం చట్ట వ్యతిరేకం కాదా? స్థానిక సంస్థల ఎన్నికలను మరో రెండు నెలలు వాయిదా వేస్తే నష్టమేమిటి? అని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్‌లో ఉండగా జీవో ఇవ్వొచ్చునా? అని రాష్ట్రం తరఫున అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది జి.విద్యాసాగర్‌రావుల ను అడిగింది. అసెంబ్లీలోని అన్ని పార్టీల ఆమోదంతో తీర్మానం చేయడం వల్ల దీనిపై జీవో ఇస్తే తప్పు లేదని ఏజీ వాదించారు. గవర్నర్ ఆమోదం చెప్పాకే తగిన నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీ లాయర్ చెప్పారు. గవర్నర్‌కు బిల్లు పంపి నెల రోజులు కూడా కాలేదని హైకోర్టు చెప్పింది. ప్రభుత్వ వివరణ తెలుసుకుని చెబుతామంటే విచారణ సోమవారానికి వాయిదా వేస్తామని చెప్పింది. సంక్షేమ చర్య కాబట్టి జోక్యం చేసుకోవద్దని ఏజీ కోరడం సబబు కాదంది. బీసీ రిజర్వేషన్ల అంశంలోకి వెళ్లడం లేదనీ, గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్‌లో ఉండగా జీవో ఇవ్వడంపై ఉన్న చట్టబద్ధతను మాత్రమే ప్రశ్నిస్తున్నామని చెప్పింది. చట్టపరంగా జీవో లేనప్పుడు స్టే లేదా స్టేటస్‌కో ఆర్డర్ ఇవ్వడం ఒక్కటే తమ ముందున్న అంశమని స్పష్టం చేసింది. స్టే ఇస్తే ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల ప్రక్రియ అంతా ఆగిపోతుందనీ, ప్రభుత్వమే ఎన్నికలను వాయిదా వేయడమో, గవర్నర్ నిర్ణయం తీసుకునే వరకు వేచి ఉండటమో చేస్తే బాగుంటుందని హితవు పలికింది. సంక్షేమ వ్యవహారంపై శాసనసభ తీసుకున్న నిర్ణయాన్ని ప్రశ్నించడానికి వీల్లేదని ఏజీ చెప్పడం సరికాదంది. తమ ముందున్నది ప్రభుత్వ జీవో 9 అని గుర్తు చేసింది. సెప్టెంబర్ 30లోగా ఎన్నికలు నిర్వహించ లేకపోతే ఇదే విషయాన్ని హైకోర్టుకు చెప్పి రెండు, మూడు నెలలు గడువు కోరడానికి ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరమేంటని ప్రశ్నించింది. లేదంటే గవర్నర్ బిల్లుకు ఆమోదం చెప్పే వరకు ఆగితే వచ్చే నష్టం ఏమిటని కూడా అడిగింది. ప్రభుత్వానికి ఓపిక లేకపోతే ఎలాగని ప్రశ్నించింది. ఏదో జరిగిపోతోందనే వ్యవహారంపై విచారణ ఎందుకు జరగాలంది. ప్రభుత్వం క్లారిటీగా ఎందుకు లేదని అడిగింది. ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయబోమని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ హామీ ఇస్తే విచారణను వాయిదా వేస్తామంది. బిల్లుకు ఆమోదం లేకుండా అధికారులే శాసన నిర్ణయాలు తీసుకుంటే ఎలాగని ప్రశ్నించింది.

## జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో చిట్నేని రఘు బిజెపి సీనియర్ నాయకులు విలేకరుల సమావేశం



**మెట్ పల్లి - ప్రజా స్వేచ్ఛ**
మెట్ పల్లి పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో డా. చిట్నేని రఘు బీజేపీ సీనియర్ నాయకులతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా వారు కోరుట్ల నియోజకవర్గం ప్రజలందరికీ దసరా & బతుకమ్మ & దీపావళి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు & హెల్త్ కార్డుల వెంటనే ప్రభుత్వం జారీ చేయాలని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న జర్నలిస్టు అక్రిడేషన్ ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది. ఎలక్షన్ ముందు జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం కాంగ్రెస్ జర్నలిస్ట్ లకు ఎన్నో హామీలు ఇచ్చింది. కనీసం ఒక్క హామీ కూడనెరవేర్చలేదు. జర్నలిస్టులకు వెంటనే కొత్త అక్కడేషన్ కార్డు ఇవ్వాలి జర్నలిస్టుల హెల్త్ కార్డులు రాష్ట్ర వ్యాప్తంగా పలు సమస్యలతో ఉన్నవి ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చే ఒకే ఒక్క అవకాశం అక్రిడేషన్ మాత్రమే అది కూడా ఇవ్వకపోవడం దురదృష్టకరం జర్నలిస్టుల కుటుంబాలకు అందరికీ బస్సు పాస్ లు స్టేట్ పాస్ ఇవ్వాలి వెంటనే హెల్త్ కార్డులు జారీ చేసి హెల్త్ కార్డులో ఉన్న సమస్యలు అన్నీ తీర్చాలి. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శిలు సుంకేటి విజయ్, కుడుకల రఘు, బీజేవైఎం నాయకులు గోపనవేని రమేష్ యాదవ్, చెక్కల శ్రీకాంత్, కోసగంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ వన్ ఫలితాల్లో ఎంపీడీవో గా ఉద్యోగం సాధించిన శ్రీలేఖ



**మెట్ పల్లి - ప్రజా స్వేచ్ఛ**
మెట్ పల్లి పట్టణానికి చెందిన బాజోజి సురేష్ అన్నయ్య, బాజోజి శ్రీనివాస్-వినోద ల పుత్రిక శ్రీలేక ప్రశాంత్ కి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాల్లో ఎంపీడీవో గా ఉద్యోగం సాదించిన సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంగం సభ్యులు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు సాధించలేనిది ఏదీ లేదు అనటానికి శ్రీలేక నిదర్శనం అన్నారు. శ్రీలేక మోదట పంచాయతీ కార్యదర్శి గా ఉద్యోగం లబించిన ఉన్నత విద్య పట్ల మక్కువ తో మళ్లీ చదివి గ్రూప్ 4 జూనియర్ అసిస్టెంట్ (ఇరిగేషన్ డిపార్ట్మెంట్) ఉద్యోగం సాధించారు. అయిన తన యొక్క సాదన ఆపకుండా శ్రీలేఖ ప్రస్తుతం గ్రూప్ 1 ఫలితాల్లో యం పి డి ఓ గా ఉద్యోగం సాదించారు. నేటి యువత కు శ్రీలేక ఒక ఆదర్శం కావాలని కోరుకుంటున్నాము అని అన్నారు. శ్రీలేఖ మెట్ పల్లి పట్టణంలోని నిఖిల్ భారత్ కాన్వెంట్ స్కూల్లో నర్సరీ నుంచి పదవ తరగతి వరకు చదువుకున్నారని స్కూల్ యాజమాన్యం శ్రీలేఖను అభినందించారు.

## జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**మెట్ పల్లి - ప్రజా స్వేచ్ఛ**
మెట్ పల్లి జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మి పట్టణ ప్రముఖ వైద్యాలు జంగిటి పద్మ ఇట్టి సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయం బతుకమ్మ పండగ పురస్కరించుకొని మా కళాశాలలు ప్రతి సంవత్సరం చేయడం జరుగుతుందని మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీక అని కాలేజీ హాలిడేస్ ఉన్నందున ముందస్తుగా బతుకమ్మ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఇల్లేందుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ వెంకట్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**మెట్ పల్లి - ప్రజా స్వేచ్ఛ**
స్వతంత్ర సమరయోధులు తెలంగాణ పోరాట వీరుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద ఉన్న ఆయన విగ్రహానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. మరియు పద్మశాలి పట్టణ అధ్యక్షులు ధ్యావన పెల్లి రాజారాం పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణంలోని అన్ని వార్డుల పద్మశాలి కుల సంఘాల అధ్యక్ష కార్యవర్గం సభ్యులు మరియు పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# ఆ రంగంలో భారీగా పెట్టుబడులు..

### 50 వేల మందికి ఉపాధి అవకాశాలు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ**
ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని శిల్పారామంలో ఏర్పాటు చేసిన టూరిజం కాన్?క్లేవ్-2025?" కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి, పర్యాటక శాఖమంత్రి జూపల్లి, సహా ఇతర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. టూరిజం కాంక్లేవ్‌లో తెలంగాణకు 15,279 కోట్ల పెట్టుబడులు, 50 వేల మందికి ఉపాధికి సంబంధించి ఒప్పందాలు జరిగినట్టు వారు తెలిపారు. వీటితో 19,520 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు, మొత్తం 50,000 మందికి ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి. ఈ ప్రాజెక్టుల్లో 14 పీపీపీ ప్రాజెక్టులు (రూ. 7,081 కోట్లు), 16 ప్రైవేట్ రంగ ప్రాజెక్టులు (రూ.8,198 కోట్లు) ఉన్నాయి. ఈ ప్రాజెక్టుల్లో భాగంగా అనంతగిరిలో లగ్జరీ వెల్నెస్ రిట్రీట్, వికారాబాద్‌లో తాజ్ సఫారీ, విన్యార్డ్ రిసార్ట్, మూడు అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్లు, రామోజీ ఫిలిం సిటీ రూ. 2,000 కోట్ల విస్తరణ. మొదటిసారిగా ప్రపంచ ప్రఖ్యాత ఇంటర్‌కాంటినెంటల్, సెయింట్ రీజిస్, ఒబెరాయ్ హోటల్స్ హైదరాబాద్‌కి రానున్నాయి. 10,000 కొత్త హోటల్ గదులు, థీమ్ పార్కులు, ఫిలిం టూరిజం, వెడ్డింగ్ డెస్టినేషన్స్ అభివృద్ధితో తెలంగాణను గ్లోబల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడి పదేళ్లయినా టూరిజంకు ఒక పాలసీ లేదని.. తమ ప్రభుత్వం ఏర్పడిన తరువాత టూరిజంకు ప్రత్యేక పాలసీ తీసుకువచ్చిందని తెలిపారు. పర్యాటక రంగంలో రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడులు తీసుకొచ్చిన శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు గారిని అభినందిస్తున్నానన్నారు. తెలంగాణలో అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని.. హైదరాబాద్ ఓల్డ్ సిటీ కాదు.. ఇది ఒరిజినల్ సిటీ అని ఆయన అన్నారు. హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దుతామని.. ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీపడుతుందని సీఎం అన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి లాభాలు పొందండని వివిధ సంస్థలకు పిలుపునిచ్చారు. ఇండియా పాకిస్థాన్ యుద్ధం జరుగుతున్నప్పుడు కూడా హైదరాబాద్ లో ప్రపంచ సుందరీమణుల పోటీలు నిర్వహించామని.. శాంతిభద్రతల విషయంలోనూ తెలంగాణ సేఫెస్ట్ ప్లేస్ అని గుర్తుచేశారు. మీ పెట్టుబడులకు ఇక్కడ రక్షణ ఉంటుంది తెలిపారు.

# అలుపెరుగని పోరాట యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ

-కలెక్టరేట్లో పూలమాలవేసి, నివాళులు అర్పించిన.
-ఎమ్మెల్యే టి. మేగారెడ్డి,డా.జి.చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, కలెక్టర్ అదర్స్ సురభి



**వనపర్తి జిల్లా - ప్రజా స్వేచ్ఛ**
వనపర్తి కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో, కలిసి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్. జిల్లెల.చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే టి.మేఘరెడ్డి హాజరై, కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై రాజకీయాలలోకి వచ్చిన కొండా లక్ష్మణ్ బాపూజీ, తెలంగాణ రాష్ట్రం కొరకు తనమంత్రి పదవికి రాజీనామా చేశారని అన్నారు,ఎందరు ముఖ్యమంత్రులు వచ్చి మంత్రి పదవి ఇస్తామని చెప్పినా ఆయన సున్నితంగా తిరస్కరించారని ఆయన గుర్తు చేశారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మూడుతరాల పాటు, తెలంగాణ ప్రజల హక్కుల కోసం,సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషి చేశారన్నారు.ఆయన చూపించిన మార్గం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చూపిన పట్టుదల, విశ్వాసం,తపన తెలంగాణ ప్రజలకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సాధనే లక్ష్యంగా సమాజంలోని ప్రతి వర్గానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని,ఆయన చూపిన మార్గం, విలువలు అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో,రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్,రాష్ట్ర మైనారిటీ నాయకులు కమర్ మియ,డిసిసి ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా పటాన్చెరు డివిజన్ అభివృద్ధి

-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
-రెండు కోట్ల 15 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**టాన్ చేరు - ప్రజా స్వేచ్ఛ**
ప్రభుత్వ సహకారం ప్రజల భాగస్వామ్యంతో నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళు న్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు శనివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ, సీతారామపురం కాలనీ, శాంతినగర్ కాలనీ, గౌతమ్ నగర్ కాలనీ, కృషి డిఫెన్స్ కాలనీలలో రెండు కోట్ల 15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, బీటి రోడ్డు, వరద నీటి కాలువల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో మదమంచి నాగసాయి జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం




**శేరిలింగంపల్లి – ప్రజా స్వేచ్ఛ**
యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మదమంచి నాగసాయి జన్మదినం సందర్భంగా "మానవ సేవే మాధవ సేవ" స్ఫూర్తితో అన్నార్తుల కు ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. సేవలోనే ఆనందం అన్నదానంలోనే ఆరాధన" అనే నినాదంతో, ఈ కార్యక్రమాన్ని మియాపూర్ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఎంతో వైభవంగా నిర్వహించి, ఆకలితో ఉన్న వారికి భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ అన్నదానం కన్నా గొప్ప దానం లేదు. మేము చేపడుతున్న ప్రతి కార్యక్రమం వెనుక సమాజ సేవే ప్రధాన లక్ష్యం. మదమంచి నాగసాయి జన్మదినాన్ని స్మరణీయంగా మార్చడానికి ట్రస్ట్ ద్వారా ఈ అన్నదానాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది. ఆకలితో ఉన్నవారికి భోజనం అందించడం నిజమైన పూజ. ఈ సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ యువత ముందుండి, సమాజం కోసం పని చేయాలని నా ఆకాంక్ష. ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని సమాజాన్ని సేవిస్తూ ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. అలాగే, యలమంచి ఉదయ్ కిరణ్ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వహించే సేవా కార్యక్రమాలు ప్రజల హృదయాలను తాకుతూ, మియాపూర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మద్దతును పొందుతున్నాయి , రాజకీయ రంగంలో కూడా అందరి మన్ననలు పొందుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారని తెలిపారు. నిర్వాహకులు పాల్గొన్న ప్రతి ఒక్కరిని అభినందిస్తూ, ఈ కార్యక్రమం గొప్ప పరిణామంగా నిలిచిందని ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాండ్ర రాంచందర్ గౌడ్, బాలమురళి, సుబ్బరాయుడు, వీరభద్రరావు, రమణ, సుబ్బారెడ్డి, రాధాకృష్ణ, గోకినేని రమేశ్, మదమంచి వంశీ, దినేశ్ గౌడ్, కార్తిక్, బుచ్చిబాబు, రాహుల్, సతీష్, యలమంచి ప్రవీణ్, మధు, కామినేని వాసు, రమేశ్, బాబు, వీర, నిఖిల్, రాకేష్, జానేశ్వరరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

# పైలెట్ భద్రి నాయక్ ను ఘనంగా సన్మానించిన తోటి ఉద్యోగులు

**-పైలెట్గా 15 సంవత్సరాలుగా సేవలందించడం చాలా సంతోషంగా ఉంది**
**- పైలెట్ బద్రినాయక్**





**ఘాట్ కేసర్,– ప్రజా స్వేచ్ఛ**
ఎక్కడ ఎవరికి ఏ ఆపదొచ్చినా ఫోన్ చేసిన క్షణాల్లోనే కుయ్.. కుయ్ అంటూ వచ్చే వాహనం 108 అంబులెన్స్. మనిషి ప్రాణాలు కాపాడడంలో ఆ వాహనం పాత్ర ఎంత ఉందో, అంతకు రెట్టింపు పాత్ర వాహనం నడిపే పైలట్లది. కొన ఊపిరితో కొట్టుమిట్టాడే వారికి వైద్య సేవలందిస్తూ, మెరుగైన వైద్యం కోసం మెరుపు వేగంతో దవాఖానకు చేర్చడంలో వారికి వారే సాటి. మేడ్చల్ నియోజకవర్గం, ఘట్కేసర్ మండలంలో 108 అంబులెన్స్ సర్వీస్ లో నిర్విరామంగా సేవలందిస్తూ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పైలెట్ బద్రి నాయక్ ను తోటి ఉద్యోగులు రమేష్ ధరావత్,కళ్యాణ్, పవన్ ఘనంగా సన్మానించి అతని సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు మాట్లాడుతూ... ఘట్కేసర్ మండలంలో ఎంతో మంది ప్రమాద బాధితులను, రోగులను, కరోనా సమయంలో కూడా ఎంతోమందిని అత్యవసర సమయంలో ఆసుపత్రికి తరలించి సేవలు చేస్తున్న పైలెట్ బద్రి నాయక్ చురుగ్గా పనిచేస్తారని, ఆకస్మాత్తుగా ప్రమాద సమయంలో మరణించిన వారికి పైలెట్ బద్రి నాయక్ ఫ్రెండ్స్ గ్రూప్ ద్వారా రూ. 5000 ఆర్థిక సహాయం అందిస్తూ సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని అతనికి అభినందనలు తెలిపారు.

## బేడా బుడగ జంగం జనసంఘం సభ్యులకు రాబోయే ఎన్నికల్లో న్యాయపరమైన రిజర్వేషన్లు కల్పించాలి



**శేరిలింగంపల్లి – ప్రజా స్వేచ్ఛ**
బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు,బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పత్తి బసవ శివ ఆధ్వర్యంలో గ్రూపు1 లో ఉన్న బేడ బుడగ జంగాలకు రాజకీయంగా రిజర్వేషన్ కేటాయించాలని శనివారం సెక్రటేరియట్ సిఎస్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆఫీసులో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రాబోయే జెడ్పీ టీసీ /ఎంపి టీసీ ,స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్సీ రిజర్వేషన్లను గ్రూప్1 2 3 చూపించలేదు బి సి రిజర్వేషన్లను మాత్రం 2024 సర్వే ప్రకారం చూపించి ఎస్సీ లకు 2011 సర్వే ప్రకారం చూపించడం ఎంతవరకు సమంజసం ఇలా చేస్తే ఎస్సీ లకు రాజకీయంగా ఎదిగే అవకాశం లేదు 2024 ఆగస్టు 1తేదీన సుప్రీంకోర్టు ఎస్సీ లను మూడు (3) గ్రూపులుగా విభజించింది కాబట్టి SC లోని(3) గ్రూపులకు రాజకీయంగా ఈ రిజర్వేషన్లు విభజించాల్సిందిగా కోరుతున్నాం సెక్షన్176 ప్రకారం జిల్లా పరిషత్ చైర్మన్ సెక్షన్147 ప్రకారం మండల పరిషత్ చైర్మన్ సెక్షన్,175, 176, ప్రకారం ప్రకారం జిల్లా పరిషత్ మండల పరిషత్ పదవులను పదవులను (3) గ్రూపులుగా రిజర్వేషన్ అమలు చేయాల్సిందిగా తెలంగాణ ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం నాయకులు కల్లెం మచ్చగిరి, కళ్యాణ్ బాబు , సిరిగిరికనకరాజు, సిరిగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్





**ఘట్కేసర్ ప్రతినిధి – ప్రజా స్వేచ్ఛ**
సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా శనివారం ఘట్కేసర్ మున్సిపల్ పరిధి పలు వార్డులో పట్టణ మహిళలతో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ అంటే బతుకమ్మ. బతుకమ్మ అంటే తెలంగాణ. బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్ర సంస్కృతీ సంప్రదాయలకు, ఆచారాలకు ప్రతీక. అందమైన ప్రకృతిని ఆరాధిస్తూ పుడమి తల్లి విశిష్టతను కీర్తిస్తూ ఆనందంతో మురిసిపోయే క్షణాలకు వేదిక ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్తిత్వానికి సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతిబింబంగా భావించే బతుకమ్మ పండుగ 9 రోజుల పాటు జరుగుతుంది. బతుకమ్మ సంబరాలు ప్రతియేటా మహాలయ అమావాస్య రోజున ఎంగిపూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో ముగుస్తాయని. బతుకమ్మపై ఉంచిన గౌరమ్మను మహిళలు తమ మంగళ సూత్రానికి పెట్టుకుంటారు. అయితే చివరి రోజు సద్దుల బతుకమ్మ అని పిలుస్తారు. ఆరోజున దూర ప్రాంతాల్లోని అక్క చెల్లెళ్లు, అన్నదమ్ములు,వదినా మరదళ్లు, చిన్నారులు, బంధువులు అంతా ఒకచోట చేరుతారు. మహిళలంతా కలిసి ఘనంగా బతుకమ్మ ఆడతారు. అనంతరం దగ్గర్లోని చెరువులో లేదా కుంటలో బతుకమ్మను నిమజ్జనం చేస్తారు. ఇందులో భాగంగా మక్క సత్తును ప్రసాదంగా అందరికీ పంచి పెడతారు. ప్రకృతి సౌందర్యమైన పూలనే గౌరీ దేవి అమ్మవారిగా కొలుస్తూ ఈ బతుకమ్మ పండుగ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకుంటారు. మరోవైపు బతుకమ్మ పైభాగంలో ఉంచిన గౌరమ్మను మహిళలు తమ మంగళ సూత్రానికి పెట్టుకుంటారని మరొకసారి తెలిపారు. ఈ కార్యక్రమం లో మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు

**మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంత రెడ్డి**



**వలిగొండ ( ప్రతినిధి) – ప్రజా స్వేచ్ఛ**
మండల పరిధిలోని అరూర్ గ్రామంలో బీబీవై యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు, వలిగొండ మాజీ జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంత రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గ దేవి నవరాత్రులకు కావలిసిన పూజ సమగ్రిని అందించిన దాత వాకిటి పద్మా అనంత రెడ్డిని బీబీవై యూత్ సభ్యులు శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ కొడిత్యాల కరుణాకర్, బుర్ర శ్రీశైలం, ధమారా అంజయ్య, మాటూరి మొగులయ్య, క్యాదరి నరేష్, బాసాని శ్రీనివాస్, జినుకాల బాలనర్సింహా, పోలేపాక నర్సింహా, నల్ల నవీన్, మర్రి ముత్యాలు, రెబ్బాస్ నరేష్, చిలుకమర్రి శ్రీను, ఆకుల మచ్చి, భోగరం ఎలయ్య, మరియు బిబివై యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బతుకమ్మ సంబరాల గోడ పత్రిక విడుదల

**ఎస్.వరప్రసాద్ రావు టి జి ఓ జిల్లా అధ్యక్షులు**



**వనపర్తి జిల్లా ప్రతినిధి.– ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కేంద్ర కమిటీ పిలుపుమేరకు, వనపర్తి జిల్లా కేంద్రం నందు బతుకమ్మ సంబరాల గోడపత్రిక విడుదల చేయనైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.జిల్లెల. చిన్నారెడ్డి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ కీమ్యా నాయక్, వనపర్తి జిల్లా టీజీవో అధ్యక్షులు ఎస్. వరప్రసాద్ రావు,జిల్లా టీజీవో కార్యదర్శి ఎన్. సురేష్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి సత్యనారాయణ, అసోసియేషన్ ప్రతినిధులు ప్రభాకర్, ప్రశాంత్ గౌడ్,అఖిల్, నరసింహారెడ్డి,వరలక్ష్మి, రేవతి, శ్రీకృష్ణ,శివ తేజ,పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు కొనసాగిస్తాం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**పటాన్చెరులో బాపూజీకి ఘన నివాళి**




**పటాన్ చేరు ప్రతినిధి – ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు శనివారం పటాన్చెరు పట్టణంలోని శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన బాపూజీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలను, ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించాలని సొంత నిధులతో బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన రాజకీయ అవకాశాలు కావాలని కోరుకున్న వ్యక్తుల్లో ప్రథముడు బాపూజీ అని కొనియాడారు. తొలి దశ, మలి దశ తెలంగాణ పోరాటంలో బాపూజీ పాత్ర మరువలేనిదని అన్నారు. ఆయన ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వంగరి అశోక్, కంకర సీనయ్య, వెంకటేష్, పద్మశాలి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిజినెస్

## టారిఫ్‌తో వృద్ధికి ముప్పే

**–క్రిసిల్ ఇంటెలిజెన్స్ వెల్లడి**




**కోల్‌కతా, సెప్టెంబర్ 27**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న ప్రతీకార సుంకాలతో భారత్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. దేశీయ ఫార్మా ఎగుమతులపై 100 శాతం టారిఫ్‌లను విధిస్తూ ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఫార్మా రంగ సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. ఈ ప్రతీకార సుంకాలతో దేశీయ వృద్ధిరేటు కూడా ఢీలా పడే ప్రమాదం ఉన్నదని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ అనుబంధ సంస్థయైన క్రిసిల్ ఇంటెలిజెన్స్ తన నివేదికలో వెల్లడించింది. సెప్టెంబర్ నెలకుగాను విడుదల చేసిన రిపోర్ట్‌లో ఈ విషయాన్ని స్పష్టంచేసింది. దేశీయ వినిమయం భారీగా పుంజుకున్నప్పటికీ అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతులు ఢీలా పడే ప్రమాదం ఉన్నదని హెచ్చరించింది.

**పెట్టుబడులపై కూడా..**
దేశీయ వస్తువులపై ట్రంప్ టారిఫ్ బాంబు వేయడంతో ఇప్పటికే ఢీలా పడిన పరిశ్రమ రంగాలు తాజాగా సుంకం విధించడంతో ఫార్మా రంగ సంస్థలపై తీవ్ర స్థాయిలో ప్రభావం చూపనున్నదని తన నివేదిక వెల్లడించింది. దీంతోపాటు దేశీయంగా పెట్టుబడులు పెట్టేవారు వెనుకంజ వేసే అవకాశాలు కూడా ఉన్నాయని పేర్కొంది. అయినప్పటికీ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, వడ్డీరేట్ల కోతల ద్వారా దేశీయ వినిమయం పుంజుకోనుండటంతో వృద్ధికి బాటలు వేయనున్నదని అభిప్రాయపడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో భారత వృద్ధిరేటు ఐదు త్రైమాసికాల గరిష్ఠ స్థాయి 7.8 శాతంగా నమోదైంది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన 7.4 శాతం కంటే ఇది అధికం. అలాగే ధరల సూచీ 3.5 శాతానికి తగ్గుముఖం పట్టడంతో రిజర్వు బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించడానికి వీలు పడనున్నదని, దీంతో వృద్ధి మరింత పరుగులు పెట్టే అవకాశాలు కూడా ఉన్నాయని తన నివేదికలో వెల్లడించింది. అధిక వర్షపాతం ప్రభావాన్ని ఇంకా పూర్తిగా అంచనావేయనప్పటికీ, ఆరోగ్యకరమైన వ్యవసాయ వృద్ధితో ఆహార ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచుతుందని భావిస్తున్నట్టు వెల్లడించింది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం, కమోడిటీ ఉత్పత్తులు కూడా చౌక కావడం కూడా కలిసిరానున్నదని పేర్కొంది.

## అస్సలు తగ్గేదేలే.. హైదరాబాద్, విజయవాడలో బంగారం తులం ధర ఎంతుందో తెలుసా..?

బంగారం ధర రోజు రోజుకు రికార్డు స్థాయిలో దూసుకెళ్తోంది. పసిడి ధరలు నాన్ స్టాప్‌గా పెరుగుతుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి రికార్డు స్థాయిలో లక్షా 15 వేల మార్క్ దాటి.. ఆల్ టైం హైకి చేరుకుంది. అయితే.. వెండి ధరలు కూడా పసడి బాటలోనే కొనసాగుతోంది. వాస్తవానికి బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు చేర్పులు చోటుచేసుకుంటాయి.. అయితే.. కొన్నిసార్లు ధరలు పెరిగితే.. మరికొన్ని కొన్నిసార్లు తగ్గుతాయి.. అయితే.. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులతో ఇటీవల కాలంలో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. తాజాగా కూడా పసిడి, వెండి ధరలు పెరిగాయి.. సెప్టెంబర్ 27, 2025, శనివారం ఉదయం ఆరుగంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి ధరలు **ఎలా ఉన్నాయో చూడండి..**

24 క్యారెట్ల బంగారం పది గ్రాములపై రూ.10 మేర పెరిగి.. ధర రూ.1,14,890 గా ఉంది.




22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.10 మేర పెరిగి. ధర రూ.1,05,310 కి చేరుకుంది.
వెండి కిలో ధర రూ.100 పెరిగి.. రూ.1,43,100 గా ఉంది.
అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.
ప్రధాన నగరాల్లో బంగారం ధరలు..
హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,14,890 ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,05,310 ఉంది. కిలో వెండి ధర రూ.1,53,100 గా ఉంది.
విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,14,890 ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,05,310 ఉంది. కిలో వెండి ధర రూ.1,53,100 గా ఉంది.
ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,15,040, 22 క్యారెట్ల ధర రూ.1,05,460 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,43,100 ఉంది.
ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,14,890, 22 క్యారెట్ల ధర రూ.1,05,310 ఉంది. వెండి ధర కిలో రూ.1,43,100 ఉంది.
చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,15,100 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,05,510 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,53,100 ఉంది.
బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,14,890, 22 క్యారెట్ల ధర రూ.1,05,310 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,42,500 ఉంది.

## మహీంద్రా పండుగ ఆఫర్ రూ.2.5 లక్షలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27
మహీంద్రా అండ్ మహీంద్రా పండుగ ఆఫర్‌ను ప్రకటించింది. జీఎస్టీ ప్రయోజనంతోపాటు పండుగ రాయితీని కలుపుకొని ఎంపిక చేసిన మాడళ్లను రూ.2.5 లక్షల తగ్గింపుతో విక్రయిస్తున్నది. వీటిలో 3ఎక్స్‌వో ధర రూ.2.56 లక్షల వరకు తగ్గించిన సంస్థ.. థార్ మాడల్ ధరను రూ.1.5 లక్షలు కోత పెట్టింది.ప్రస్తుత పండుగ సీజన్‌లో కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి ప్రత్యేక ప్రచార కార్యక్రమానికి శ్రీకా రం చుట్టిన సంస్థ.. రాయితీలను తెరపైకి తీసుకొచ్చింది. థార్ రూ.12.25 లక్షల ప్రారంభ ధరతో లభిస్తుండగా, ఎక్స్‌యూవీ700 రూ.13.66 లక్షల ధరతో లభిస్తున్నది. అలాగే రాక్స్ మాడల్‌పై రూ.1.33 లక్షల రాయితీ ఇస్తున్నది.



## ఆసియా కప్‌లో ఫ్లాప్ షో.. సూర్యకు గవాస్కర్ సలహా ఇదే..!

# స్పోర్ట్స్

ఆసియా కప్‌లో భారత జట్టు అజేయంగా ఫైనల్ ఆడబోతోంది. లీగ్ దశ, సూపర్ -4దశలో పాకిస్థాన్‌ను ఓడించిన టీమిండియా మరోసారి దాయాదిని నిలువరించేందుకు సిద్ధమవుతోంది. బ్యాటింగ్ విభాగం అదరగొడుతున్నా.. బౌలింగ్, ఫీల్డింగ్ మరీ దారుణంగా ఉండడమే అందరినీ కలవరపరుస్తోంది. మరీ ముఖ్యంగా టీ20 స్పెషలిస్ట్ అయిన సూర్యకుమార్ యాదవ్ పేలవ ఫామ్ అందరినీ కలవరపరుస్తోంది. మిస్టర్ 360గా పేరొందిన సూర్య.. ఈ టోర్నీలో మాత్రం మూడు మ్యాచుల్లోనూ దారుణంగా విఫలమయ్యాడు. ఒకప్పుడు పొట్టి ఫార్మాట్‌లో ఓ వెలుగు వెలిగిన సూర్య ఫైనల్లో మెరవాలని అందరూ ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో వెటరన్ సునీల్ గవాస్కర్ భారత సారథికి విలువైన సలహా ఇచ్చాడు.హ్యాండ్ షేక్ వివాదం ప్రభావం కావొచ్చు సూర్య మునపటిలా తనదైన షాట్లు ఆడలేకపోతున్నాడు. చివరి సూపర్ -4 మ్యాచ్‌లో లంకపై 12 బంతుల్లో 11 రన్స్ మాత్రమే చేశాడు.. మొత్తానికి ఐదు ఇన్నింగ్స్‌ల్లో 23.66 సగటుతో 71 రన్స సాధించాడంతే. టోర్నీ ఆరంభం నుంచి అభిషేక్ ఉతికేస్తున్నా.. ఫైనల్లో అతడు విఫలమైతే కీలక ఇన్నింగ్స్ ఆడాల్సిన బాధ్యత సూర్య మీద పడుతుంది.



అందుకే.. అతడికి గవాస్కర్ ఓ సలహా ఇచ్చాడు. 'సూర్య క్లాస్ ప్లేయర్ అనడంలో ఏ సందేహం లేదు. అతడిని నా సలహా ఏంటంటే.. రాగానే షాట్లకు ప్రయత్నించకుండా నాలుగైదు బంతుల్ని ఆడి చూడాలి.పరిస్థితులను అర్థం చేసుకోవాలి. ఆపై పిచ్ పేస్‌కు అనుకూలిస్తుందా?, బంతి బౌన్స్ అవుతుందా? బాగా టర్న్ అవుతుందా? అనేవి గమనించి బ్యాట్‌కు పని చెప్పాలి. అందుకే.. సూర్య క్రీజులోకి వచ్చిన వెంటనే తన సహజమైన ఆటకు తెరతీయకుండా.. ఓపికగా ఉండాలి. కాస్త కుదురుకున్నాడంటే అతడు తనదైన స్టయిల్లో విధ్వంసం సృష్టించకుండా ఎవరూ ఆపలేరు' అని సన్నీ అన్నాడు.

**పసలేని బౌలింగ్‌తో..**
ఫైనల్‌కు ముందు చివరి సూపర్ 4 మ్యాచ్‌తో భారత జట్టులోని ఫీల్డింగ్, బౌలింగ్ ప్రదర్శన లోపాలు తెలిసొచ్చాయి. ఓపెనర్ అభిషేక్ శర్మ(61), తిలక్ వర్మ(49 నాటౌట్)ల మెరుపులతో శ్రీలంకకు భారీ లక్ష్యాన్ని నిర్దేశించినా.. పసలేని బౌలింగ్‌తో మ్యాచ్ చేజార్చుకునే పరిస్థితి ఎదురైంది. ఇదే తీరు ఫైనల్లోనూ కొనసాగితే పాకిస్థాన్ లాభపడే అవకాశముంది. అందుకే.. లంకతో మ్యాచ్ టీమిండియాకు మేల్కొలుపు లాంటిది అంటున్నాడు గవాస్కర్.
ఫైనల్‌కు ముందు కఠినమైన మ్యాచ్ ఎదురవ్వడం మంచిదే. తేలికగా గెలవాల్సిన మ్యాచ్ సూపర్ ఓవర్ వరకూ వెళ్లడం.. భారత జట్టు మరింత మెరుగవ్వడానికి దోహదపడుతుంది' అని సన్నీ వివరించాడు. సెప్టెంబర్ 28న దుబాయ్ వేదికగా భారత్, పాక్ మధ్య టైటిల్ పోరు జరుగనుంది. ఆసియా కప్ చరిత్రలో మొట్టమొదటిసారి దాయాదులు ఫైనల్ల్ తలపడుతుడడంతో ఫలితంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## సాఫ్ చాంప్ భారత్




**కొలంబో**
సాఫ్ అండర్–17 చాంపియన్‌షిప్‌లో భారత్ ఏడోసారి టైటిల్ విజేతగా నిలిచింది. శనివారం ఉత్కంఠగా సాగిన ఫైనల్లో భారత్ 4–1(పెనాల్టీ షూటౌట్) తేడాతో బంగ్లాదేశ్‌పై అద్భుత విజయం సాధించింది. తొలుత నిర్ణీత సమయంలో ఇరు జట్ల మధ్య స్కోరు 2–2తో సమమైంది.చివరి నిమిషం నువ్వానేనా అన్నట్లు సాగిన తుదిపోరులో భారత్ తరఫున దల్లామన్ గాంగ్టె(4ని), అజ్లాన్‌షా(38ని) గోల్స్ చేశారు. అయితే ఆఖరి నిమిషంలో బంగ్లా గోల్‌తో స్కోరు సమం కావడంతో మ్యాచ్ షూటౌట్‌కు దారితీసింది.

## నేడు ఆసియాకప్ ఫైనల్


**తొలిసారి టైటిల్ పోరులో దాయాదులు**
**జోరుమీదున్న టీమ్‌ఇండియా**
**ఒత్తిడిలో పాకిస్థాన్**

ఆసియాకప్‌లో ఆఖరి పోరుకు రంగం సిద్ధమైంది. ఆదివారం దుబాయ్ వేదికగా చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ ముఖాముఖి పోరులో తలపడబోతున్నాయి. టోర్నీ 41 ఏండ్ల సుదీర్ఘ చరిత్రలో తొలిసారి టైటిల్ పోరులో బరిలోకి దిగుతున్న దాయాదులు అమీతుమీ తేల్చుకునేందుకు సర్వశక్తులతో సమాయత్తమయ్యాయి. ఇప్పటికే రెండుసార్లు పాక్‌ను పాతరేసిన భారత్..ముచ్చటగా మూడోసారి మట్టికరిపించాలన్న పట్టుదలతో ఉంది. పరాజయాలకు ప్రతీకారం కోసం పాక్ కదన కుతుహలంతో ఉన్నది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలోఆసియా పోరు ప్రతిష్టాత్మకంగా మారింది.పాక్‌పై తమ ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు భారత్ కసితో ఉంటే..తమదైన రోజున ఎంతటి ప్రత్యర్థినైనా ఓడిస్తామని పాక్ బీరాలు పలుకుతున్నది. ఆసియాకప్‌ను ఇప్పటికే



'షేక్‌హ్యాండ్' ఓ కుదుపు కుదుపగా హరిస్ రవూఫ్, ఫర్హాన్ రెచ్చగొట్టే విన్యాసాలు పుండు మీద కారం చల్లినట్లు ఉంది. అసలు పాక్ తమకు ప్రత్యర్థి కాదని కెప్టెన్ సూర్యకుమార్ తీసిపారేయగా, దీటైన బదలు ఇస్తామని ప్రత్యర్థి సవాలు విసురుతున్నది. ఈ నేపథ్యంలో సండే బ్లాక్‌బస్టర్ దసరా ధమాకాగా మారనుంది.
దుబాయ్: ఆసియాకప్‌లో భారత్‌ది అప్రతిహత జైత్రయాత్ర. 1984లో మొదలైన ఆసియా టోర్నీ ప్రస్థానంలో టీమ్‌ఇండియాదే స్పష్టమైన ఆధిపత్యం. ఇప్పటికి ఎవరికి అందని రీతిలో రికార్డు స్థాయిలో ఎనిమిది సార్లు టైటిల్ దక్కించుకున్న టీమ్‌ఇండియా తొమ్మిదోసారి టైటిల్‌పై కన్నేసింది. మరోవైపు మనకు పూర్తి భిన్నంగా రెండంటే రెండు సార్లు టైటిల్ గెలిచిన పాక్..భారత్‌కు దీటైన పోటీనిచ్చేందుకు తహతహలాడుతున్నది. ఆదివారం ఇరు జట్ల మధ్య ఆసియా కప్ ఫైనల్ పోరు జరుగనుంది. టోర్నీలో అపజయమెరుగని భారత్ ఓవైపు అయితే, పడుతూ లేస్తూ సాగుతున్న ప్రయాణం పాక్‌ది. కానీ అనిశ్చితికి మారుపేరైన టీ20లో ఆ రోజు ఎవరు బాగా ఆడితే వారిదే విజయం. పాక్‌తో 15 టీ20ల్లో 12 సార్లు భారత్ గెలువడం మన ఆత్మవిశ్వాసాన్ని పెంచేది కాగా, ప్రత్యర్థికి ఒకింత ఒత్తిడి చేకూర్చేదే. శ్రీలంకతో ఆఖరి సూపర్–4 పోరులో టీమ్‌ఇండియా అద్భుత ప్రదర్శన కనబరచడం ఫైనల్‌కు ముందు మన సన్నాహాన్ని మరింత మెరుగుపర్చింది. మరోవైపు టోర్నీలో నిలువాలంటే తప్పక గెలువాల్సిన పరిస్థితుల్లో పాక్ వరుస విజయాలతో ఫైనల్ చేరింది. బలాల పరంగా చూస్తే భారత్‌దే ఆధిపత్యం కనిపిస్తున్నప్పటికీ పాక్‌ను తక్కువ అంచనా వేయడానికి లేదు.

**జట్ల అంచనా**
భారత్: అభిషేక్, గిల్, సూర్యకుమార్(కెప్టెన్), తిలక్, శాంసన్, హార్దిక్, శివమ్‌దూబే, అక్షర్, కుల్దీప్, వరుణ్, బుమ్రా.
పాకిస్థాన్: ఫర్హాన్, జమాన్, అయూబ్, హుస్సేన్, నవాజ్, సల్మాన్(కెప్టెన్), అష్రఫ్, హారిస్, అఫ్రిదీ, రవూఫ్, అబ్రార్.




# దసరాకు ప్రభాస్ ‘ది రాజాసాబ్’ ట్రైలర్.!

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ది రాజా సాబ్ . మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని డిసెంబర్05 ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా ట్రైలర్‌ను విడుదల చేయబోతుందని తెలుస్తుంది. ఈ సినిమా ట్రైలర్‌ను దసరా కానుకగా.. అక్టోబర్ 01 న విడుదల చేయబోతున్నట్లు సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటించారు. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కీలక పాత్ర పోషించారు. సప్తగిరి వీటీవీ గణేష్, ప్రభాస్ శ్రీనుతో పాటు బొమ్మన్ ఇరానీ తదితరులు ఇతర కీలక పాత్రలలో కనిపించనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకం మీద టీజీ విశ్వప్రసాద్, ఆయన కుమార్తె కృతి ప్రసాద్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



# అనుపమ షాకింగ్ కామెంట్స్

## మంచి సినిమా చేస్తే చూడరు, కమర్షియల్ మూవీ చేస్తే డైజెస్ట్ చేసుకోలేరు..

అందాల ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ ఇటీల ‘కిష్కింధకాండ’ అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రం ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ సందర్భంగా మీడియాతో మాట్లాడిన అనుపమ, ఓ విలేఖరి వ్యాఖ్యపై ఘాటుగా స్పందించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆమె రియాక్షన్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. ఓ విలేఖరి అనుపమను ఉద్దేశించి, మీరు ‘టిల్లు స్క్వేర్’ లాంటి సినిమాల్లో నటించడం జీర్ణించుకోలేకపోయాం అంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచాడు.ఇది విన్న అనుపమ ఒక్కసారిగా సీరియస్ అయ్యి, తీవ్ర అసహనంతో స్పందిస్తూ .. “మీరు టిల్లు స్క్వేర్ చూసి డైజెస్ట్ కాలేదంటారు కానీ నేను ‘పరదా’ అనే మంచి ఫీల్ గుడ్ సినిమా చేశాను. అది మీరు చూశారా? లేదుగా! ఎందుకంటే మంచి సినిమాలు చూసేందుకు మీరు ముందుకు రారు. అలాంటి సినిమాల గురించి ఎవ్వరూ మాట్లాడరు కూడా. కానీ ఒక హాట్ టాపిక్ ఉంటే మాత్రం ఏదో ఒక కామెంట్ చేయడానికి ముందు వరుసలో ఉండిపోతారు అని అనుపమ అనడంతో విలేఖరి కాస్త అవాక్కయ్యాడు. మిగతా మీడియా ప్రతినిధులంతా కూడా కాసేపు సైలెంట్ అయ్యారు. తర్వాత అనుపమ మళ్లీ నవ్వుతూ మాట్లాడింది. అనుపమ ఇచ్చిన సమాధానానికి అభిమానుల నుంచి మాత్రం మంచి స్పందన అందుకుంది. అనుపమ నటించిన తాజా హారర్–థ్రిల్లర్ మూవీ ‘కిష్కింధకాండ’ ఇటీవలే విడుదలై పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తోంది. బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా నటించిన ఈ సినిమా, అనుపమకు నటిగా కొత్త ఊపును ఇచ్చిందనే చెప్పాలి. ఆమె పాత్రలోని పరిణతి ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయింది. అనుపమ గత కొంతకాలంగా కమర్షియల్ పాత్రలతో పాటు, వైవిధ్యమైన కంటెంట్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టింది. ‘పరదా’ వంటి హృద్యమైన సినిమాలు చేసినా, అవి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించలేకపోయాయి. కాగా, ఇదే సమయంలో ఓ స్టార్ హీరో ఇలా చేసి ఉంటే అదే వాళ్ల రొమాంటిక్ యాటిట్యూడ్ అంటారు, కానీ అమ్మాయిలపై మాత్రం ప్రశ్నల దాడి ఎందుకు?” అనే డిస్కషన్ ఇప్పుడు తెరపైకి వచ్చింది.



# ఈసారైనా షాలినికి అదృష్టం కలిసొస్తుందా..

‘అర్జున్‌రెడ్డి’ చిత్రంతో పాపులారిటీ తెచ్చుకుంది జబల్‌పూర్ బ్యూటీ శాలినీ పాండే . ఆ తర్వాత ‘మహానటి’తో సుశీల పాత్రతోనూ మెప్పించింది. తదుపరి వచ్చిన తెలుగు, హిందీ బాషల్లో వచ్చిన ఏ చిత్రమూ ఆమెకు విజయాన్ని అందించలేదు. ఆమె నటించిన చిత్రాలు వరుసగా విడుదలవుతున్నప్పటికీ ఆమెకు సరైన బ్రేక్ లభించలేదు. తమిళంలో వచ్చిన ‘100 శాతం కాదల్’ బాక్సాఫీస్ వద్ద బోల్తాకొట్టింది. అయితే, ఆమె నటనా ప్రతిభను గుర్తించిన దర్శక నటుడు ధనుష్... తన స్వీయ నిర్మాణంలో రూపొందించిన ‘ఇడ్లీకడై’లో మరోమారు అవకాశం ఇచ్చారు. ఇందులో మరో ముఖ్య పాత్ర పోషించిన అరుణ్ విజయ్‌కు జోడీగా షాలిని పాండే నటించారు. దీంతో కోలీవుడ్‌లో మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ప్రస్తుతం ఆమె హిట్టు కోసం ఈ చిత్రం మీదే గంపెడాశలు పెట్టుకుంది. ధనుష్ హీరోగా నటించి దర్శకత్వం వహించిన ఈ సినిమా దసరా కానుకగా అక్టోబర్ ఒకటో తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మీనూ పాప కూడా బాలీవుడ్ ఎంట్రీ ఇస్తుందిరోయ్..

సాధారణంగా హీరోయిన్లు.. ఒక భాషలో హిట్ అయితే అందులోనే కొనసాగకుండా.. వేరే భాషల్లో కూడా సత్తా చాటడానికి సిద్ధమవుతూఉంటారు. టాలీవుడ్ లో స్టార్ గా ఎదిగాకా హీరోయిన్లందరూ బాలీవుడ్ వైపే మొగ్గు చూపుతూ ఉంటారు. ప్రస్తుతం టాలీవుడ్ టాప్ హీరోయిన్స్ గా కొనసాగుతున్న వారందరూ కూడా హిందీలో తమ సత్తా చూపిస్తున్న వారే. తాజాగా ఆ లిస్ట్ లోకి మీనాక్షీ చౌదరి కూడా చేరింది.ఇచట వాహనములు నిలుపరాదు అనే సినిమాతో తెలుగుతెరకు పరిచయమైన ఈ భామ నెమ్మదిగా తెలుగులో స్టార్ హీరోయిన్ గా మారింది. లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు అమ్మడిని టాలీవుడ్ అభిమానులకు మరింత దగ్గర చేశాయి. ఇక ప్రస్తుతం మీనాక్షీ తెలుగులో అనగనగా ఒక రాజు సినిమాలో నటిస్తుంది. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ సినిమా రిలీజ్ కు సిద్ధమవుతుంది.ప్రస్తుతం మీనాక్షీ బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధం చేసింది. బాలీవుడ్ స్టార్ హీరో జాన్ అబ్రహాం నటించిన ఫోర్స్ ఫ్రాంచైజీని కొనసాగిస్తున్న విషయం తెల్సిందే. ఇప్పటికే ఫోర్స్, ఫోర్స్ 2 సినిమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక వాటికి సీక్వెల్ గా ఫోర్స్ 3 తెరకెక్కనుంది. భావ్ ధులియా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో హీరోయిన్ గా మీనాక్షీ చౌదరి ఎంపిక అయ్యిందని వార్తలు వస్తున్నాయి. ఇదే కనుక నిజం అయితే అమ్మడి పంట పండినట్టే. త్వరలోనే మేకర్స్ అధికారిక ప్రకటన చేయనున్నారని తెలుస్తోంది. మరి ఈ సినిమాతో ఈ ఉత్తరాది భామ ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.



Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492